నవతెలంగాణ
1
మెదక్
మంగళవారం | 04 ఫిబ్రవరి 2025 | www.navatelangana.com

కోడ్ పేరుతో పథకాలను ఆపేందుకు కుట్ర



ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

నవతెలంగాణ-సంగారెడ్డి : కోడ్ పేరుతో పథకాలను ఆపేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తుందని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు. సోమవారం మాజీ కౌన్సిలర్‌లు చింతా ప్రభాకర్‌ను కలిసి శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చింతా ప్రభాకర్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పట్టణాల అభివృద్ధికి ఎస్డిఎఫ్ నిధులు ద్వారా సంగారెడ్డికి రూ.50 కోట్లు సదాశివపేట మున్సిపాలిటీకి రూ.25 కోట్లు మంజూరు చేశామని తెలిపారు. ప్రభుత్వం మారడంతో సంగారెడ్డి పట్టణంలో మొత్తం 53 పెండ్డింగ్ పనులకుగాను రూ.527.50 లక్షలు, సదాశివపేట పట్టణంలో 141 పనులకుగాను రూ.830.00 లక్షల అభివృద్ధి పనులను ఈ ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. పట్టణాల అభివృద్ధిని అడ్డుకోకుండా క్యాన్సిల్ చేసిన పనులను మళ్లీ ప్రారంభించాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ పేరుతో సంక్షేమ పథకాలను ఆపేందుకు ప్రభుత్వం కుట్ర చేస్తుందని ఆరోపించారు. జనవరి 26 తరువాత రైతు భరోసా డబ్బులు ఖాతాలో పడతాయని రైతులు ఎదురు చూస్తున్నారన్నారు. ఇప్పటి వరకు రైతుల ఖాతాలో డబ్బులు జమ కాలేదన్నారు. సీడీసీ మాజీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, పట్టణ అధ్యక్షులు ఆర్. వెంకటేశ్వర్లు, మండల పార్టీ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, చక్రపాణి, ఆంజనేయులు, విఠల్‌లు పాల్గొన్నారు.

పోలీసులకు సహకరించిన ఇంతీయాజ్ సన్మానం



నవతెలంగాణ-మునిపల్లి : హిట్ అండ్ రన్, రోడ్డు ప్రమాదాలకు గురిచేసి పారిపోతున్న వాహనాలను గుర్తించి పోలీసు శాఖకు సహకరించడంతో మండలంలోని మగ్దూంపల్లి గ్రామానికి చెందిన ఇంతియాజ్ కు మునిపల్లి పోలీసులు శాలువాతో సత్కరించి నగదును అందజేశారు. వివరాల్లోకి వెళితే మగ్దూంపల్లి గ్రామానికి చెందిన ఇంతియాజ్ కారు డ్రైవర్. అయితే ఇటీవల రెండు వరుస ప్రమాదాల ఘటనలో ప్రమాదాలకు గురిచేసి పారిపోతున్న వాహనాలను వెంబడించి పట్టుకుని మునిపల్లి పోలీసులకు సహకరించారు. దీంతో నేరాల నియంత్రణలో భాగస్వామిగా పోలీసులకు సహకరించిన ఇంతియాజును నగదు అందజేయడంతో పాటు శాలువాతో మునిపల్లి ఎస్సై రాజేష్ నాయక్ తన కార్యాలయంలో సత్కరించారు. గంజాయి ఇతర డ్రగ్స్ వంటి అక్రమ రవాణా సమాచారాన్ని మునిపల్లి పోలీసులకు అందజేస్తే విషయాలను గోప్యంగా ఉంచుతామని తగు పారితోషికం అందజేస్తామని ఆయన పేర్కొన్నారు.

కార్మిక రైతాంగ ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ 5న జిల్లా వ్యాప్త నిరసనలు

జయప్రదం చేయాలి : సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు



నవతెలంగాణ-సంగారెడ్డి

కేంద్ర బీజేపీ ప్రభుత్వ కార్మిక రైతాంగ ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 5న చేపట్టనున్న జిల్లా వ్యాప్త నిరసనలు జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి. సాయిలు పిలుపునిచ్చారు. సోమవారం కార్మిక సంఘాల, సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో సుందరయ్య భవన్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర బీజేపీ ప్రభుత్వ కార్మిక రైతాంగ ప్రజావ్యతిరేక విధానాలు కేంద్ర బడ్జెట్‌లో పెట్టుబడిదారులు, కార్పొరేట్ సంస్థలకు రాయితీలు ఇచ్చి సంపద సృష్టికర్తలైన కార్మికులు, రైతులు వ్యవసాయ కూలీలకు తగిన బడ్జెట్ కేటాయించకుండా అన్యాయం చేశారన్నారు. దేశ సంపదను లూటీ చేసే విధానాలను నిరసిస్తూ ఈ నెల 5న దేశవ్యాప్త నిరసనలకు అఖిలభారత కేంద్ర కార్మిక సంఘాలు, కిసాన్ మోర్చా సంయుక్తంగా పిలుపునిచ్చాయని తెలిపారు. జిల్లాలోని అన్ని మండల, పట్టణ, పారిశ్రామిక కేంద్రాల్లో నిరసనలు జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి బోయిని ప్రసాద్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం. నర్సింలు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి రాజయ్య, ఇతర ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఎల్లమ్మ గుడికి నాలుగు గంటల భూమిని ఇచ్చిన వారిని మరిచారు



స్వార్థ రాజకీయాల కోసం దాతలను ఇబ్బంది పెట్టడం సరికాదు
అనంతరామా గౌడ్

నవతెలంగాణ-కౌడిపల్లి : ఎల్లమ్మ గుడికి 4 గుంటలు భూమి ఇచ్చిన యజమానిని మరిచి ఇతరులు ఇచ్చారని చెప్పుకోవడం సరికాదని అనంతరామా గౌడ్ ఆవేదన వ్యక్తం చెందారు. సోమవారం ఆయన విలేకరితో మాట్లాడుతూ మండల పరిధిలోని తిమ్మాపూర్ గ్రామంలో గత పది సంవత్సరాల క్రితం ఎల్లమ్మ గుడికి 4 గుంటల భూమిని ఇచ్చానని ఆయన తెలిపారు. ఇచ్చిన వారిని మరిచి ఇతరులకు శాలువాలు కప్పి గౌరవించడమేంటని ఆయన ప్రశ్నించారు. గత పది సంవత్సరాల క్రితం అక్కడ తాను పౌల్ట్రీ ఫారం వేసుకుంటే, ఇప్పుడు అది దాదాపు రెండు కోట్ల విలువ ఉంటుందని ఆయన తెలిపారు. దేవుడిపై భక్తితో నాలుగు గంటల భూమిని ఇస్తే ఇలా అవమానపరచడం సరికాదని ఆయన తెలిపారు. ఆదివారం రోజు గుడి ప్రారంభోత్సవంలో తనను గుర్తించకపోవడం చాలా బాధేసిందన్నారు. తిమ్మాపూర్‌లో కొంతమంది గౌడ కులస్తులు తమపై కక్ష కట్టి ఇలా చేస్తున్నారని, గుడి వద్ద కూడా రాజకీయం చేయడం సరికాదన్నారు. దాదాపు మూడు లక్షలతో అన్నదానం పెట్టించానని ఆయన గుర్తు చేశారు. గౌడ నాయకులు గుడి వెనకాల మూడు గుంటలు ఉందని చెప్పారు కదా ఆ భూమి ఎక్కడుందో చూపించాలని ఆయన డిమాండ్ చేశారు. స్వార్థ రాజకీయాల కోసం దాతలను ఇబ్బంది పెట్టడం సరికాదని ఆయన తెలిపారు. భూమి ఇచ్చిన వారిని మరచి భూమి ఇవ్వని వారికి శాలువాలతో సన్మానం చేయడమేమిటని ఆయన ప్రశ్నించారు. తిమ్మాపూర్ గ్రామంలో ఇద్దరు నాయకులు దాతల డబ్బులతో వారి సొంత రాజకీయాలకు ప్రయోజనాల కోసం తనలాంటి దాతలను ఇబ్బంది పెట్టడం సరికాదన్నారు. గత ఎన్నికల్లో వారు గ్రామంలో ఎంత మెజార్టీ ఇచ్చారన్నది అందరికీ తెలుసని వారన్నారు. ఇక నుంచి తన సొంత గ్రామమైన తిమ్మాపూర్ గ్రామానికి అన్ని విధాల సేవ చేయడానికి నేను ముందుంటానన్నారు. గ్రామంలో ఎవరైనా భక్తులు ఎల్లమ్మ గుడికి భూమి ఇచ్చినట్టుగానే త్వరలో శివాలయం గుడి నిర్మిస్తే కూడా నాలుగు గుంటల భూమి ఇవ్వడానికి తాను ముందుంటానని అనంతరామ గౌడ్ స్పష్టం చేశారు.

దళితురాలనే వివక్షతోనే మహిళా సంఘం నుంచి తొలగింపు

గ్రూపు సభ్యురాలు కొలిచెలిమే దుర్గ

నవతెలంగాణ-తూప్రాన్ : తూప్రాన్ మండలంలోని దాతర్ పల్లి మహిళా సంఘం గ్రూపులో ఉన్న తనను ఏ హక్కుతో తొలగించారని గ్రూపు సంఘం సభ్యురాలు దుర్గ ప్రశ్నించారు. శ్రీనిధి ద్వారా ప్రభుత్వం అందజేస్తున్న రూ. లక్ష రూపాయలు లోన్ అడిగినందుకు దళితులమనే వివక్షతోనే తనను అన్యాయంగా, అధికారంగా ఓ తీర్మాణాన్ని రాసి తనను తొలగిస్తున్నట్లు ప్రకటించారన్నారు. రుణం అడగడమే తన తప్పా అని ప్రశ్నించారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా దాతర్ పల్లి గ్రామానికి చెందిన సామాజిక, సాంఘీక సంక్షేమ సంఘం నాయకుడు కొలిచెల్మె లక్ష్మణ్ మాట్లాడుతూ ప్రభుత్వంతో పని చేయించుకోవడం మన హక్కని, అడుక్కోవాల్సిన అవసరం లేదని తెలిపారు. దీనిపై ఎంతటి న్యాయ పోరాటానికైనా దిగుతామని హెచ్చరించారు. ఇదే విషయమై మెదక్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో పాటు కోర్టుకు సైతం వెళ్ళి, న్యాయ పోరాటం చేస్తానని, గత కొన్ని సంవత్సరాలుగా జరిగిన అవకతవకలను బహిర్గతం చేస్తానన్నారు. ఇదే విషయమై ఐకేపీ రుక్మిణి వివరణ కోరేందుకు ప్రయత్నించగా ఆమె అందుబాటులోకి రాలేదు.

ఎమ్మార్పీఎస్ తోగిట గ్రామ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-హవేలీ ఘనపూర్


ఎమ్మార్పీఎస్ తొగుట గ్రామ కమిటీ అధ్యక్షునిగా నక్క స్వామి మాదిగ, ఉపాధ్యక్షుడిగా అర్క రాజు మాదిగ, ప్రధాన కార్యదర్శిగా చింత కింది లక్ష్మణ్ మాదిగ, కోశాధికారిగా అర్క కృష్ణ మాదిగ, ప్రచార కార్యదర్శిగా అర్క మాణిక్యంలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు సాయిలు, మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ మాజీ జిల్లా అధ్యక్షుడు మస్కూరి కిరణ్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

గంగమ్మ తల్లికి తెప్పోత్సవ పూజ

నవతెలంగాణ-సిద్ధిపేటరూరల్

నారాయణరావుపేట మండల కేంద్రంలో గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో గంగమ్మ తల్లికి తేప్పోత్సవ పూజ కార్యక్రమం నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున గంగమ్మ తల్లికి మంగళ హరతులు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో గంగపుత్ర సంఘం సభ్యులు మహిళలు పాల్గొన్నారు.

పల్లవి మోడల్ స్కూల్లో వసంత పంచమి



నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ పల్లవి మాడల్ స్కూల్లో సోమవారం ఉదయం వసంత పంచమి పురస్కరించుకొని వేద బ్రాహ్మణుల మంత్రోచ్చారణ మధ్య ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. అనంతరం చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించి పలకలు, బలపాలు స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పల్లవి మాడల్ స్కూల్ చైర్మన్ పి.వి.రమణ, ప్రిన్సిపల్ శాలిని, అధ్యాపక బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ టీచర్, సీడీపీఓలపై సస్పెన్షన్ ఎత్తివేయాలి

- సిఐటీయూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు
- అడిషనల్ కలెక్టర్ ఐసీడీఎస్ పీడిలకు వినతి



నవతెలంగాణ-సంగారెడ్డి

అంగన్వాడీ టీచర్, సీడీపీఓలపై సస్పెన్షన్ ఎత్తివేయాలనీ సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం సీఐటీయూ ఆధ్వర్యంలో అడిషనల్ కలెక్టర్‌ను ఐసీడీఎస్ పీడీని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సాయిలు మాట్లాడుతూ నారాయణఖేడ్ మండలం వెంకటాపూర్ గ్రామంలో ఈ నెల 24వ తేదీన అంగన్వాడీ కేంద్రం భవనం నాసిరకం పైకప్పు పెచ్చులు పడి పిల్లలకు అంగన్వాడీ టీచర్‌కు గాయాలు అయ్యాయన్నారు. ఈ ఘటనలో టీచర్ సిడిపిఓ లను సస్పెన్షన్ చేశారని, వెంటనే సస్పెన్షన్ ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీ సెంటర్ భవనంకు సొంత భవనం లేదన్నారు. ప్రైమరీ స్కూల్ కోసం 40 సంవత్సరాల క్రితం నిర్మించిన భవనంలో కొనసాగుతుందన్నారు. శిథిలావస్థకు చేరుకోవడంతో వేరొక భవనం నిర్మించి అందులోకి ప్రైమర్ స్కూల్ మార్చడం జరిగిందన్నారు. శిథిలావ్యవస్థలో ఉన్న భవనం అంగన్వాడీ కేంద్రానికి కేటాయించారన్నారు. అందులో గత 15 సంవత్సరాల నుంచి అంగన్వాడీ సెంటర్ కొనసాగుతుం దన్నారు. 2 సంవత్సరాల క్రితం రూ.1.50 లక్షలతో కాంట్రాక్టర్‌కు అప్పగించి లోపలి పైకప్పు రిపేరు చేయించారన్నారు. నాసిరకం పనుల వల్ల పైకప్పు పెచ్చులు పడిపోయాయన్నారు. నాసిరకం పనులు చేసిన ఇంజనీర్ అధికారులు, కాంటాక్ట్‌లపై చర్యలు తీసుకొని అంగన్వాడీ టీచర్, సిడిపిఓపై సస్పెన్షన్ ఎత్తివేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు ఎం.మాణిక్యం, యూనియన్ జిల్లా కార్యదర్శి పి.మంగ, రమేష్, అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

బడ్జెట్‌కు నిరసనగా కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

కార్పొరేటర్లకు అనుకూలంగా బడ్జెట్



నవతెలంగాణ-మెదక్

పార్లమెంట్‌లో ఫిబ్రవరి 1న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతా రామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పొరేట్ శక్తులకు అనుకూలమైందని, ప్రజాసంక్షేమాన్ని పూర్తిగా విస్మరించేదిగా ఉందని సీపీఐ(ఎం) మెదక్ జిల్లా కార్యదర్శి కడారి నర్సమ్మ అన్నారు. యూనియన్ బడ్జెట్ కు నిరసనగా సోమవారం మెదక్ పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ చౌరస్తా వద్ద సీపీఎం ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా సీపీఎం మెదక్ జిల్లా కార్యదర్శి కడారి నర్సమ్మ మాట్లాడుతూ... దేశాభివృద్ధిని బలహీనపరిచే విధంగా కేంద్ర బడ్జెట్ ఉందన్నారు. ఎన్నికలు ఉన్న బీహార్ రాష్ట్రానికి వరాలు కురిపించి తెలంగాణ రాష్ట్రానికి మొండిచేయి చూపిందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అంబానీ, ఆదానీలకు, కార్పొరేట్లకు మేలు చేసే విధంగా ఉందన్నారు. కార్మికులను, రైతులను, పేదల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని ఎద్దేవా చేశారు. ఆర్ఎస్ఎస్, కార్పొరేట్ శక్తులు దేశ ప్రయోజనాలను, బడ్జెట్‌ను తమకు అనుకూలంగా నిర్ణయించే స్థాయికి బిజెపి అధికారంలోని మోడీ ప్రభుత్వం దిగజార్చిందన్నారు. వ్యవసాయ రంగాన్ని, ఉపాధి రంగాన్ని, విద్య, వైద్యంపై బడ్జెట్లో కేటాయింపులు జరగలేదని, అత్యధికంగా పేదలకు ఉపయోగపడే ఉపాధి హామీలో నిధులను పూర్తిగా తగ్గించి పేదల నోట్లో మట్టి కొట్టిందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలకు కూడా తెలంగాణ రాష్ట్రానికి ఎలాంటి నిధులు కేంద్ర ప్రభుత్వం కేటాయించక పోవడం చూస్తే తెలంగాణ రాష్ట్రం మీద కేంద్ర ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఏమిటో అర్థమవుతుందన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాలకు, కూటమి భాగస్వామ్య పక్షాల రాష్ట్రాలకు తప్ప మిగతా రాష్ట్రాలకు బడ్జెట్లో కేటాయింపులు చేయలేదన్నారు. బడ్జెట్లో కనీసం తెలంగాణ పదాన్ని ఎత్తడానికి కూడా ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చొరవ చూపలేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బిజెపికి 8 మంది ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నప్పటికీ రాష్ట్రానికి కేటాయింపులు తీసుకురావడంలో చిత్తశుద్ధి చూపలేకపోయారన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం నుంచి ఒక పైసా కూడా కేటాయింపులు చేయించలేని బిజెపి కేంద్ర మంత్రులు, ఎంపీల వల్ల తెలంగాణ రాష్ట్రానికి ఏమి ఉపయోగం లేదన్నారు. అటువంటి వారికి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని వారు కోరారు. ప్రజా వ్యతిరేక బడ్జెట్‌ను ప్రజలందరూ తిరస్కరించాలని.. కేంద్ర ప్రభుత్వ తీరును ప్రజలు గమనించి తెలంగాణ పట్ల వ్యతిరేక మొండివైఖరిని ప్రజలు ఖండించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కోరింకల మల్లేశం, జిల్లా కమిటీ సభ్యులు సంతోష్, అజయ్, నాయకులు లచ్చ గౌడ్, నాగమణి, సత్యం, భాను, తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర మంత్రులు ఉన్నా బడ్జెట్లో తెలంగాణకు అన్యాయమే

టీజీఐఐసీ చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి



నవతెలంగాణ-సంగారెడ్డి

రాష్ట్రంలో 8 మంది బిజెపి ఎంపీలు కేంద్ర మంత్రులు ఉన్నా బడ్జెట్లో తెలంగాణకు కేటాయింపులో అన్యాయం జరిగిందని టీజీఐఐసీ చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి అన్నారు. పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాలతో సోమవారం సంగారెడ్డిలో అంబేడ్కర్ విగ్రహం వద్ద జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు, టీజీఐఐసీ చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ దిష్టిబొమ్మలను దహనం చేశారు. ఈ సందర్భంగా టీజీఐఐసీ చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ... రాష్ట్రం నుంచి 8 మంది ఎంపీలు, అందులో ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నా కానీ తెలంగాణాకు మాత్రం కొత్తగా ఒక్క ప్రాజెక్టు, ఒక్క రూపాయి కూడా తెచ్చే దమ్ము లేదని ఆరోపించారు. తెలంగాణ ప్రజలకు బీజేపీ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ కేంద్రం మన రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేసిందన్నారు. రాష్ట్ర ప్రజలు పన్నులు కడుతున్నా మనకు మాత్రం గుండు సున్నా ఇచ్చిందని ఆరోపించారు. అదేవిధంగా విభజన హామీలను కూడా తుంగలో తొక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి ఆంజనేయులు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రఘు గౌడ్, సీడీసీ చైర్మన్ రాంరెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, సంగారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ రామచందర్ నాయక్, సదాశివపేట మార్కెట్ కమిటీ చైర్మన్ సడకుల కుమార్, సదాశివపేట పట్టణ అధ్యక్షులు మునిపల్లి సత్యనారాయణ, కంది మండల అద్యక్షులు మోతిలాల్ నాయక్, నాయకులు బొంగుల రవి, కిరణ్ గౌడ్, కూన సంతోష్, షఫీ, మహేష్, కసిని రాజు, తాహెర్ పాషా, ఆరీఫ్, అర్జున్, నరేన్, చిత్తారి యాదగిరి, సునీల్, కసిని విక్రాంత్, శ్రీను, కుతుబ్, జహీర్ తదితరులు పాల్గొన్నారు.

లార్జ్ లాంగ్వేజ్ మోడల్స్‌పై జాతీయ వర్క్ షాప్

- ఆసక్తిగలవారు 11వ తేదీలోగా పేర్లు నమోదు చేసుకోవచ్చు
- వక్తలుగా ప్రముఖ అధ్యాపకులు



నవతెలంగాణ-పటాన్ చెరు

గీతం స్కూల్ ఆఫ్ సైన్స్‌లోని గణిత శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో 'లార్జ్ లాంగ్వేజ్ మోడల్స్ (ఎల్ఎల్ఎం)లు, జనరేటివ్ ఏఐ' అనే అంశంపై ఈ నెల 13-14 తేదీలలో జాతీయ వర్క్ షాప్‌ను నిర్వహించనున్నారు. ఇందులో పాల్గొనే వారికి ఆ రెండు అంశాలపై పరివర్తనాత్మక ప్రపంచంలో బలమైన పునాదిని అందించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. వాస్తవ ప్రపంచ సవాళ్లను పరిష్కరించడానికి ఎల్ఎల్ఎంలు, జనరేటివ్ ఏఐ పద్ధతులను అమలు చేయడంలో వారి నైపుణ్యాలను పెంపొందించడానికి ఈ కార్యక్రమానికి రూపకల్పన చేసినట్టు కార్యశాల నిర్వాహకులు డాక్టర్ మోతాహర్ రెజా, డాక్టర్ బీ.ఎం.నాయుడు తెలియజేశారు. ఎల్ఎల్ఎం, జనరేటివ్ ఏఐల పరిచయం, ఏఐలో నీతి, సవాళ్లు, రియల్-వరల్డ్ అప్లికేషన్లు, కేస్ స్టడీస్ వంటి అనేక కీలకమైన అంశాలను ఈ రెండు రోజుల కార్యక్రమంలో విశదీకరిస్తామన్నారు. ఇందులో పాల్గొనే వారు వివిధ డొమైన్‌లలో ట్రాన్స్‌ఫార్మర్ ఆర్కిటెక్చర్‌లు, జనరేటివ్ టెక్స్ట్ మోడళ్లు, మల్టీ మోడల్ ఏఐ అప్లికేషన్‌లతో సహా ఏఐలో అత్యాధునిక పురోగతులను అన్వేషించే అవకాశాన్ని కూడా పొందుతారని తెలిపారు. ప్రతిష్టాత్మక సంస్థలకు చెందిన గౌరవనీయమైన రీసోర్స్ పర్సన్‌లు ఆయా సెషన్‌లకు నాయకత్వం వహిస్తారని, వారిలో హైదరాబాద్ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ సిబా ఉదగత, కోల్ కతా ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్‌స్టిట్యూట్ ప్రొఫెసర్ అన్సుమన్ బెనర్జీ, ఐఐటీ ఖరగ్‌పూర్ ప్రొఫెసర్ అనిమేష్ ముఖర్జీ, ఐఐటీ హైదరాబాద్ ప్రొఫెసర్ మౌనేంద్ర శంకర్ దేశర్కర్, బెంగళూరులోని శామ్ సంగ్ లిమిటెడ్ సీనియర్ డైరెక్టర్ ప్రవీణ్ ఉన్నట్టు వారు పేర్కొన్నారు. ఈ వర్క్ షాపులో విద్యావేత్తలు, పరిశోధక విద్యార్థులు, బీటెక్, ఎంటెక్, ఎమ్మెస్సీ స్థాయి విద్యార్థులు పాల్గొనవచ్చని, వారు ఏఐ, డేటా సైన్స్ రంగాలలో సమగ్ర జ్ఞానం, ఆచరణాత్మక అనుభవం, విలువైన పరిశ్రమ అంతర్దృష్టులు, నెట్ వర్కింగ్ అవకాశాలు, ఈ రంగంలో భవిష్య పురోగతికి సంసిద్ధతను పొంద వచ్చన్నారు. ఆసక్తి గలవారు ఈ నెల 11వ తేదీలోగా తమ పేర్లు నమోదు చేసుకోవచ్చని, ఇతరత్రా వివరాల కోసం కార్యక్రమ సమన్వయ కర్తలు డాక్టర్ కె. కృష్ణ 99080 85343 లేదా డాక్టర్ డి. మల్లికార్జునరెడ్డి 98493 17334లను సంప్రదించవచ్చన్నారు. లేదా dkummari@gitam.edu / mdoodipa@gitam.edu కు ఈ-మెయిల్ చేయాలని నిర్వాహకులు సూచించారు.

సమస్యల పరిష్కారంపై అధికారులు దృష్టి సారించాలి

ప్రజావాణికి 63 దరఖాస్తులు
జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

నవతెలంగాణ-సంగారెడ్డి

ప్రజల సమస్యల పరిష్కారంపై అధికారులు దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు తరలివచ్చి 63 దరఖాస్తులను అధికారులకు సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ క్రాంతి వల్లూరు అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంపై అధికారులు దృష్టి సారించాలన్నారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు మళ్లీ మళ్లీ వస్తున్నాయని, అలా రాకుండా అధికారులు వచ్చిన ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అక్కడికక్కడే పరిష్కారం అయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులకు ఆయా శాఖల వారీగా పంపించనున్నట్లు తెలిపారు. వాటిని సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.



ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, డి ఆర్ ఓ, పద్మజ రాణి, ఆర్ డి ఓ రవీందర్ రెడ్డి వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

తెలంగాణపై బడ్జెట్‌లో తీవ్ర వివక్ష

- కాంగ్రెస్ ఆధ్వర్యంలో ధర్నా, నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దగ్ధం



నవతెలంగాణ-నర్సాపూర్

బడ్జెట్ విషయంలో కేంద్ర ప్రభుత్వం తెలంగాణపై తీవ్ర వివక్ష చూపడం సరైంది కాదని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, గ్రంథాలయ సంస్థ చైర్మెన్ సువాసిని రెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి రాజిరెడ్డిలు అన్నారు. సోమవారం రాష్ట్రానికి బడ్జెట్ విషయంలో తీవ్ర అన్యాయం చేసిందని నిరసిస్తూ నర్సాపూర్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నర్సాపూర్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ధర్నా నిర్వహించి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు. అంతకుముందు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంపై కుట్రపూరితంగానే మోడీ ప్రభుత్వం బడ్జెట్ విషయంలో తెలంగాణకు తీవ్ర అన్యాయం చేసిందన్నారు. బడ్జెట్ విషయంలో బీజేపీ ఎంపీలు నోరు విప్పకపోవడం అన్యాయమన్నారు. తెలంగాణ ప్రజలు బీజేపీకి తెలంగాణ రాష్ట్రంలో తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మల్లేశం, శ్రీనివాస్ గుప్తా, నవీన్ గుప్తా, శ్రీనివాసరావు ,సుదర్శన్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

108 అంబులెన్స్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి



డాక్టర్ మధుకర్

నవతెలంగాణ-గుమ్మడిదల

గుమ్మడిదల మండల ప్రజలు 108 అంబులెన్స్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సోమవారం గుమ్మడిదల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ మధుకర్ తెలిపారు గతంలో 108 అంబులెన్సు గుమ్మడిదల మండలానికి లేకపోవడంతో ప్రజలు అవస్థలు పడ్డారని ప్రభుత్వం గుమ్మడిదల మండలానికి 108ను కేటాయించిందని సూచించారు ఎలాంటి ఆపదలు వచ్చినా 108 అంబులెన్స్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాసరావు వైద్య సిబ్బంది తదితరులున్నారు

భక్తుల కోలాహలం మధ్య జాతర ఉత్సవాలు

నవతెలంగాణ-శివ్వంపేట : మండలంలోని పిల్లుట్ల గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో గ్రామస్తుల సహకారంతో నిర్వహిస్తున్న పిల్లుట్ల మల్లన్న స్వామి జాతర ఉత్సవాలు మూడో రోజైన సోమవారం భక్తుల కోలాహలం మధ్య ఘనంగా జరిగాయి. మల్లన్న స్వామి, క్యాతమ్మ కల్యాణ మహోత్సవంలో భాగమైన నాగవెల్లి కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. జాతర ఉత్సవాలకు విచ్చేసిన స్వామివారి భక్తులకు యాదవ సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. చివరి రోజైన మంగళవారం సాయంత్రం రేణుక ఎల్లమ్మ తల్లికి బోనాలు సమర్పించడం జరుగుతుందని జాతర నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం అధ్యక్షులు మంగళపర్తి నాగయ్య, మల్లయ్య ఆయిలయ్య అంజయ్య, నర్సిములు, కిష్టయ్య, మల్లేష్, బబ్బరి మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

7న వేల గొంతులు, లక్ష డప్పుల కార్యక్రమం



నవతెలంగాణ-మునిపల్లి : ఎస్సీ ఎస్టీ వర్గీకరణ కోసం మాదిగలు చేస్తున్న న్యాయ పోరాటంలో భాగంగా ఫిబ్రవరి 7న చేపడుతున్న మాదిగల భారీ ర్యాలీ విజయవంతం చేయాలని కోరుతూ లక్ష డప్పులు వేల గొంతుకలు పోస్టర్‌ని సోమవారం మునిపల్లి మండల మాదిగల రిజర్వేషన్ల పోరాట సమితి ఆవిష్కరించింది. ఈ సందర్భంగా వారు బుదేరా చౌరస్తాలో పోస్టర్ ఆవిష్కరణ చేస్తూ ఫిబ్రవరి 7న ఎమ్ఆర్పిఎస్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లో తలపెట్టనున్న లక్ష డప్పులు - వేయి గొంతుకల మాదిగల ప్రదర్శన ఎల్ బి స్టేడియం నుంచి పెద్ద ఎత్తున అంబేద్కర్ విగ్రహం వరకు జరిగే భారీ ర్యాలీకి మండలంలోని మాదిగలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

అడవి పందికి ఢీకొట్టి ఏఆర్ కానిస్టేబుల్ మృతి





నవతెలంగాణ- పటాన్‌చెరు

బైక్ పై వెళ్తూ రోడ్డుకి అడ్డంగా వచ్చిన అడవి పందిని ఢీకొట్టి ఏఆర్ కానిస్టేబుల్ మృతి చెందిన సంఘటన బిడి ఎల్ బానూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి మండలం బల్కాపూర్ గ్రామానికి చెందిన ఏఆర్ కానిస్టేబుల్ ముత్తంగి శ్రీనివాస్ చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య వద్ద గన్‌మేన్‌గా విధులు నిర్వర్తిస్తున్నాడు. కాగా శ్రీనివాస్ ఆదివారం రాత్రి కొండకల్ గ్రామం నుంచి వెలిమెల వైపు బైక్‌పై వెళ్తుండగా వెలిమెల తాండ సమీపంలో రోడ్డుకి అడ్డంగా వచ్చిన అడవి పందిని ఢీ కొట్టి తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికుల సమాచారంతో సంఘటన స్థలానికి చేరుకున్న బీడీఎల్ పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పటాన్ చెరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు బీడీఎల్ బానూర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

స్వయం ఉపాధితో ఆర్థిక అభివృద్ధి సాధ్యం

- మాజీ సర్పంచ్ పులిగిల్ల ప్రకాష్

నవతెలంగాణ-ఐడిఏ బొల్లారం



స్వయం ఉపాధితో ఆర్థిక అభివృద్ధి సాధ్యమని గడ్డపోతారం మాజీ సర్పంచ్ పులిగిల్ల ప్రకాశ్ చారి అన్నారు. సోమవారం గడ్డపోతారంకు చెందిన ఎం నవీన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీనాక్షి ప్లానింగ్స్ అండ్ డిజైనింగ్ నూతన షాప్‌ను మాజీ ఎంపిపి కొలన్ రవిందర్ రెడ్డిలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవీన్‌ను అభినందిస్తూ, యువత ఒకరిపై ఆధార పడకుండా స్వయం ఉపాధి మార్గాలు ఎంచుకోవడం అభినంద నీయమని వారి వ్యాపారం లాభసాటిగా మారాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎంపీ అశోక్, మద్దూరి పెంటేష్, వేణుగోపాల్, నారబోయిన కుమార్, నారబోయిన శ్రీనివాస్, పెండలి బాబు, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీవో కార్యాలయంలో ప్రజల నిరీక్షణ

నవతెలంగాణ-న్యాల్‌కల్



స్థానిక ఎంపీడీవో మూడు రోజులుగా విధుల్లో లేకపోవడం వల్ల సమస్యల పరిష్కారానికి మండల ప్రజలు ఎంపీపీ కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. మండల ప్రజలు పలు సమస్యల కోసం గృహజ్యోతి , గృహలక్ష్మి , ఆన్లైన్‌లో నమోదుకు లబ్ధిదారులకు పథకాలు అందకపోవడం వల్ల ఇబ్బందులు పడుతున్నారు. ఎంపీడీవో మూడు రోజులుగా లేకపోవడంతో లబ్ధిదారులు పథకాల కోసం అవస్థలు పడుతున్నారు. ఎంపీడీవో అధికారులు విధుల్లో అలసత్వం పట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కొన్ని రోజుల క్రితమే ఎంపిఓ బదిలీ అయిన విషయం అందరికీ తెలిసిందే. ఇద్దరు అధికారులు లేకపోవడంతో తమ సమస్యలుఎవరికి తెలియజేయాలో అర్థ కావడం లేదని మండల ప్రజానీకం వాపోతున్నారు. ఎంపీడీవో వివరణ కోరగా మూడు రోజులు సెలవులో ఉన్నట్లు చెప్పారు. జిల్లా అధికారులు స్పందించి సమస్యలు పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు .

కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-మనూర్

మండల కేంద్రమైన మనూర్‌లో కందుల కొనుగోలు కేంద్రాన్ని సోమవారం నారాయణ ఖేడ్ ఏడిఏ నూతన్ కుమార్ ప్రారంభించారు. రైతులు ఏఈఓ దగ్గర ధృవపత్రం పట్టా పాస్ బుక్, బ్యాంకు అకౌంట్ జిరాక్స్ ప్రతులను తీసుకొని రావాల్సి ఉంటుందని ఏడీఏ తెలిపారు. ప్రభుత్వం మద్దతు ధర రూ.7550 అని, తేమతో పాటు గింజలు కల్తీ లేకుండా చూడాలని సూచించారు. రైతులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. మార్క్ ఫెడ్ డి సి ఎం యస్ ఆధ్వర్యంలో కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలం ఏఓ మహేష్ చౌహన్ సిబ్బంది స్వప్న శ్రీకాంత్ రైతులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో రాకేష్ షేట్కార్



నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్

నారాయణఖేడ్ మండలం నామ్లెమెంట్ గ్రామానికి చెందిన బెల్లూరి రాజు వివాహ వేడుకల్లో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి రాకేష్ షేట్కార్, యువనేత సాగర్ షేట్కార్‌లు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సోఫి రహిమాన్, దత్తు, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు..

నేడు ఆయా రాజకీయ పార్టీల అధ్యక్షులతో సమావేశం

నవతెలంగాణ-వట్పల్లి : మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన పార్టీ అధ్యక్షులతో సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో శశి ప్రభ తెలిపారు ఈ నెల 4న మండల పరిషత్ కార్యాలయంలో మధ్యాహ్నం రెండు గంటలకు 21 గ్రామపంచాయతీ గ్రామాలకు చెందిన ఓటర్ జాబితాను విడుదల చేయనున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఓటరు జాబితాలో తప్పొప్పులు ఇరు గ్రామాలకు చెందిన పేర్లు మరో గ్రామంలోని ఓటరు జాబితాలో నమోదు కావడం జరిగినట్లయితే ఆయా గ్రామాలకు చెందిన పార్టీ అధ్యక్షులు ఓటర్ జాబితాను పరిశీలించి, తప్పొప్పులను తమ దృష్టికి తెచ్చినట్లయితే పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామన్నారు. కాంగ్రెస్ టీఆర్ఎస్ బీజేపీ బహుజన సమాజ్ పార్టీ సీపీఐ, సీపీఎం వామపక్ష పార్టీలకు చెందిన రాజకీయ అధ్యక్షులు నాయకులు సమావేశంలో పాల్గొనాలని ఆమె కోరారు.

గృహ ప్రవేశ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ-మనూర్

మండలం తొర్నల్ గ్రామానికి చెందిన సజీవ్ నూతన గృహ ప్రవేశం సోమవారం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాకేష్ శెట్కార్, యువజన నాయకులు సాగర్ శెట్కార్‌లు పాల్గొని కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మనూర్, నారాయణ ఖేడ్ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గ్రామస్తులు పాల్గొన్నారు.

గురుకుల ప్రవేశం కోసం ఫిబ్రవరి 6 వరకు గడువు పెంపు

నవతెలంగాణ-సంగారెడ్డి

రాష్ట ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నడుపుతున్న వివిధ గురుకులలో ప్రవేశం కోసం దరఖాస్తులు స్వీకరించేందుకుగాను ఈ నెల ఫిబ్రవరి 6 వరకు పెంచినట్లు టీజీఎస్ డబ్ల్యూఆర్ఈఐఎస్ జోనల్ ఆఫీసర్ నిర్మల, కోఆర్డినేటర్ జయలక్ష్మి తెలిపారు. గురుకులాల్లో ఐదవ తరగతి నుంచి 9వ తరగతి వరకు రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ,బీసీ, జనరల్ గురుకులాలలో ప్రవేశం కోసం 1 ఫిబ్రవరి 2025 చివరి తేదీగా వుండగా ఇప్పుడు మరో ఐదు రోజులపాటు గడువును పెంచామని తెలియజేశారు. వరుస సెలవులు రావడం అలాగే దరఖాస్తులు అధిక సంఖ్యలో రావడంతో ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు తల్లిదండ్రులు గమనించి సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

ప్రమాదాలకు కారణమవుతున్న వారిపై చర్యలు తీసుకుంటాం

- ఎఫ్ఎస్ఓ ఎండి హుస్సేన్

నవతెలంగాణ-గుమ్మడిదల

గుమ్మడిదల నర్సాపూర్ ప్రధాన రహదారిపై కోతులకు ఆహారం వేస్తూ ప్రమాదాలకు కారకులవుతున్న కఠిన చర్యలు తీసుకుంటామని వారిపై ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ ఎండి హుస్సేన్ హెచ్చరించారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రధాన రహదారి గుమ్మడిదల నర్సాపూర్ ఎన్ హెచ్ 765 రోడ్డుపై జరుగుతున్న ప్రమాదాలు కోతులు అడ్డం రావడం వల్ల జరుగుతున్నాయన్నారు. ప్రమాదాలలో ఎందరో ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై సంబంధిత జిల్లా ఫారెస్ట్ అధికారుల ఆదేశానుసారం ఎవరైనా కోతులకు ఆహారం వేస్తున్నట్లు కనబడితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటూ, రూ. 5000 జరిమానా విధించనున్నామని హెచ్చరించారు. సామాన్య ప్రజల ప్రాణాలు పోతున్న విషయాన్ని పరిగణలోకి తీసుకుంటూ జిల్లా ఫారెస్ట్ అధికారుల ఆదేశానుసారం ఎంతటి వారికైనా శిక్షలు తప్పవని హెచ్చరించారు

ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలి

ది నెస్ట్ వృద్ధాశ్రమాన్ని పరిశీలించిన ఆర్డీఓ రవీందర్ రెడ్డి

నవతెలంగాణ-అమీన్‌పూర్

వృద్దులు ఏమైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సంగారెడ్డి ఆర్డీఓ రవీందర్ రెడ్డి తెలిపారు. సోమవారం అమీన్‌పూర్ మండలంలోని ది నెస్ట్ వృద్ధాశ్రమాన్ని ఆయన పరిశీలించి అక్కడి వారితో మాట్లాడారు. వృద్ధాశ్రమంలో ఏమైనా ఇబ్బందులు ఉంటే నిర్వాహకులకు తెలపాలని సూచించారు. నిర్వాహకులు వృద్దులను మంచిగా చూసుకోవాలని సూచించారు. ఆర్డీఓ వెంట జిల్లా సంక్షేమ అధికారి లలితకుమారి, అమీన్‌పూర్ తహసీల్దార్ రాధ, ఆశ్రమ నిర్వాహకులు ఎం.అరుణ, వంశీకృష్ణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఎల్లప్పుడూ రుణపడి ఉంటా...

- 13వ వార్డు కౌన్సిలర్ రంగ సురేష్....

నవతెలంగాణ- జోగిపేట



కాలనీ ప్రజల సహకారంతో వార్డులో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని, 13వ వార్డు కౌన్సిలర్‌గా గెలిపించడంలో మీ సహకారం మరువలేనిదని అందోలు-జోగిపేట మున్సిపల్ 13వ వార్డు కౌన్సిలర్ రంగ సురేష్ అన్నారు. కౌన్సిలర్ పదవీ కాలం ముగియడంతో సోమవారం 13వ వార్డు వెల్ఫేర్ కమిటీ, వార్డు ప్రజల ఆధ్వర్యంలో వాసవి కళ్యాణ మండపంలో అభినందన సన్మాన సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ రంగ సురేష్, గీతా దంపతులకు కాలనీ వాసులు, పెద్దలు, ఆర్యవైశ్య సంఘం సభ్యులు పూలమాలలు వేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. కౌన్సిలర్ రంగ సురేష్ మాట్లాడుతూ గత 12 ఏళ్లుగా రాజకీయంగా వార్డులోని అన్ని వర్గాల ప్రజలు నమ్మకంగా మాకు అండగా నిలిచారని, వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండి, వార్డులో అభివృద్ధి పనులను చేపట్టానన్నారు. కాలనీలో సుమారుగా రూ.2 కోట్లకు పైగా నిధులు వెచ్చించి అభివృద్ధి పనులను చేశానన్నారు. డ్రైనేజీలు, సీసీ రోడ్లు, విద్యుత్ స్థంభాలు, ఎల్ఈడీ లైట్లను ఏర్పాటు చేశామన్నారు. స్వంత డబ్బులతో వార్డులో బోరును వేయించి ప్రజలకు నీటిని అందించామన్నారు. మంత్రి దామోదర్ రాజనర్సింహ సహకారంతో వార్డు ప్రజలు ఇచ్చిన భరోసాతో అభివృద్ధి పనులను చేపట్టగలిగానన్నారు. ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మల్లి ఖార్జున్, మాజీ డైరెక్టర్ పెండ్యాల రాములు, జిల్లా ఆర్య వైశ్య సంఘం మాజీ అధ్యక్షుడు జూకంటి లక్ష్మణ్, మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు పట్నం మురళీ, వెల్ఫేయిర్ కమిటీ సలహా దారులు అశోక్, అల్లే మహేష్, రామ కృష్ణ, ప్రధాన కార్యదర్శి చంద్ర శేఖర్ (రాజు), కోశాధికారి రాజు, ఉపాధ్యక్షులు సోమేశ్వర్,అల్లే యాదగిరి, కొషికే సత్యం, ఆకుల విఠల్, రాములు, మల్లేష్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

భిక్షపతి కూతురు జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్సీ కవిత

నవతెలంగాణ-జోగిపేట

రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మఠం బిక్షపతి, చండి వీణ దంపతుల కూతురు ఇషాన్వి మొదటి జన్మదిన వేడుకలకు మాజీ సీఎం కేసీఆర్ కూతురు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత హాజరై ఆశీర్వదించారు. ఆదివారం రాత్రి సంగారెడ్డి జిల్లా కందిలోని ఎల్ఎన్ కన్వెన్షన్ హాలులో జరిగిన కార్యక్రమానికి ఆమె ప్రత్యేకంగా హాజరై ఆశీర్వదించారు. వేడుకల్లో మాజీ మంత్రి హరీష్ రావు, ఎమ్మెల్యేలు చింత ప్రభాకర్, కొత్త ప్రభాకర్ రెడ్డి, సునీత లక్ష్మారెడ్డి, మానిక్ రావు, ఎమ్మెల్సీ ఫరూక్ హుస్సేన్, శేరి సుభాష్ రెడ్డి, మాజీ జడ్పీ చైర్మన్ లు మంజు శ్రీ జైపాల్ రెడ్డి, బాలయ్య, డీసీ ఎంసీ చైర్మన్ శివకుమార్, మాజీ సీడీసీ చైర్మన్ బుచ్చిరెడ్డి, కార్పొరేషన్ మాజీ చైర్మన్ లు ఎర్రోళ్ల శ్రీనివాస్, రాజీవ్ సాగర్, వై. నరోత్తం, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పి. ఉదయ్ బాబు మోహన్‌లతో పాటు వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, బంధుమిత్రులు పెద్ద ఎత్తున హాజరై చిన్నారిని ఆశీర్వదించారు.



5న చలో నర్సాపూర్ జయప్రదం చేయాలి

- ముదిరాజ్ సంక్షేమ సమితి రాష్ట్ర కన్వీనర్ బి. నారాయణ ముదిరాజ్

నవతెలంగాణ-జోగిపేట



బీసీఏతో పాటు ముదిరాజ్ హక్కుల సాధన కోసం ఈ నెల 5న నర్సాపూర్‌లో నిర్వహించే సంకల్ప బేరి బహిరంగ సభను జయప్రదం చేయాలని తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ సంక్షేమ సమితి కన్వీనర్ బి. నారాయణ ముదిరాజ్ పిలుపునిచ్చారు. సోమవారం ఆయన జోగిపేటలో స్థానిక విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ముదిరాజ్ కులస్తుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 15 అమలుకై బిసి కమిషన్ ద్వారా వెంటనే నోటిఫికేషన్ విడుదల చేయాలి అన్నారు. ఎన్నికల సమయంలో కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికలలో దామాషా ప్రకారం అన్ని పార్టీలు ముదిరాజులకు ప్రాతినిథ్యం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఆయా పార్టీలు ముదిరాజ్‌లను ఇప్పటివరకు ఎన్నికల్లో ఓట్లుగానే చూశారని, సమస్యల పరిష్కారానికి ప్రభుత్వాలు పట్టించుకోలేదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం హక్కులు, సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. సంకల్ప బేరికి రాష్ట్రమంతటా ఉన్న ముదిరాజ్ సంఘాలు, అనుబంధ సంఘాలు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

మాజీ చైర్మెన్, కౌన్సిలర్ల చొరవతోనే ఎస్టీపీ మంజూరు



నవతెలంగాణ-రామచంద్రాపురం

తెల్లాపూర్ మున్సిపాలిటీ మాజీ చైర్ పర్సన్ మల్లేపల్లి లలితా సోమిరెడ్డి, వైస్ చైర్మన్ రాములు గౌడ్, మాజీ అధికార కౌన్సిలర్ల చొరవతోనే తెల్లాపూర్‌కి ప్రభుత్వం ఎస్టిపి నిర్మాణానికి నిధులు మంజూరు చేసిందని తెల్లాపూర్ మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాగం దేవేందర్ యాదవ్ తెలిపారు. సోమవారం తెల్లాపూర్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో దేవేందర్ యాదవ్, బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ తెల్లాపూర్‌కు ఎస్టిపి ప్లాంట్ అవసరం కోసం అనుమతులు, నిధులు మంజూరు చేయాలని ఎన్నో ఏళ్లుగా అప్పటి చైర్మన్ , మున్సిపాలిటి అధికార పార్టీ కౌన్సిలర్లు కలిసి తమ సొంత గత బిఆర్ఎస్ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడమే కాకుండా కోర్టులో సైతం కేసు వేయడం జరిగిందన్నారు. 13 డిసెంబర్ 2021లో ఎస్టిపి కోసం అప్పటి మున్సిపల్ చైర్మన్ లలితా సోమిరెడ్డి, కౌన్సిలర్లు కేసు వేయగా 20 జులై 2023 న తుది రిపోర్టు రావడం జరిగిందన్నారు. ఇటీవల ప్రభుత్వం రూ.60 కోట్లు ఎస్.టి.పి కోసం మంజూరు చేయడం తమ పోరాట ఫలితమే నన్నారు. బిజెపి, కాంగ్రెస్ పార్టీల వల్ల ఎస్టిపి రాలేదని, సంవత్సరాలుగా తాము చేస్తున్న పోరాట ఫలితంతోనే నేడు ప్రభుత్వం రూ.60 కోట్ల ఎస్ టి పి నిర్మాణానికి నిధులు మంజూరు చేసిందన్నారు. మాజీ చైర్మన్ మాజీ అధికార కౌన్సిలర్ల ఫలితంగా వచ్చిన ఎస్టిపి నిధులు నేడు ఇతర పార్టీ సభ్యులు తమ వల్ల నిధులు మంజూరు అయ్యాయని చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఈ విషయంపై ఎక్కడయినా చర్చకు సిద్ధమని సవాలు విసిరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు నాగరాజు, బాబ్జి, శ్రీకాంత్, శ్రీశైలం యాదవ్, శ్రీపాల్ రెడ్డి, సాగర్, మల్లేష్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

వినూత్న ఆలోచనతో పారిశ్రామికవేత్తలు కావచ్చు

నవతెలంగాణ-జహీరాబాద్



వినూత్న ఆలోచనలు కలిగిన విద్యార్థులు పారిశ్రామికవేత్తలుగా ఎదిగే అవకాశం ఉంటుందని, ప్రిన్సిపల్ ప్రొఫెసర్ అస్లాం ఫారుకి అన్నారు. సోమవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో యూత్ ఫర్ సోషల్ ఇంపాక్ట్ అనే అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని వివిధ సమస్యలపై విద్యార్థులు అవగాహన పెంచుకొని వాటి పరిష్కార మార్గాలను అన్వేషించాలి అని తెలిపారు. వినుత్న ఆలోచనలను యూత్ ఫర్ సోషల్ ఇంపాక్ట్ వారికి పంపడం జరుగుతుందన్నారు. వారు ఉత్తమమైన ఆవిష్కరణను పరిశీలించి దానికి ఇన్వెస్టర్స్ ద్వారా గ్రాంట్‌ను సమకూరుస్తారు. తద్వారా వారి ఆలోచనలను వ్యాపారంగా మరిచి పారిశ్రామికవేత్తలుగా ఎదిగే అవకాశం కల్పిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్. బి. లచ్చయ్య, నరహరి మూర్తి, డాక్టర్.రియాజ్ ఖాన్, ముజఫర్ అలీ, డాక్టర్. రూబీయా, విద్యార్థులు పాల్గొన్నారు.

టీఎస్ యుటీఎఫ్ అభ్యర్థిని గెలిపించాలి

- టీఎస్ యుటీఎఫ్, టీపీటీఎఫ్ జిల్లా నాయకులు బి. సాయిలు, ఎం.సోమశేఖర్

నవతెలంగాణ-జోగిపేట

టీఎస్ యుటిఎఫ్ బలపరిచిన టిపిటిఎఫ్ కరీంనగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి వై. అశోక్ కుమార్‌ను ఎన్నికల్లో గెలిపించాలని టీఎస్ యుటిఎఫ్, టి పి టి ఎఫ్ జిల్లా నాయకులు బి. సాయిలు, ఎం. సోమశేఖర్ లు అన్నారు. ఉపాధ్యాయ ఉద్యమ నేత వై. అశోక్ కుమార్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని వారు కోరారు. ఈ సందర్భంగా జోగిపేటలో వారు కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 36 సంవత్సరాల పాటు ఉపాధ్యాయ ఉద్యమంలో ఉండి విద్యారంగ సమస్యలు, ఉపాధ్యాయ సమస్యల పరిష్కా రంలో భాగస్వామ్యమైన ఉద్యమ నేత వై. అశోక్ కుమార్ ను కరీంనగర్ నియోజకవర్గం నుంచి ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా గెలిపించడానికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని ఉపాధ్యాయులను అభ్యర్థిస్తున్నామన్నారు. ఉపాధ్యాయులు ఉద్యమ నేతను గెలిపించుకుంటే విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి అవకాశం ఏర్పడు తుందని తెలిపారు. విజ్ఞలైన ఉపాధ్యాయులు ఆలోచించి ఓటు వేయాల్సిందిగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో నాయ కులు విశాలాక్షి, నాసర్ పటేల్, చంద్రప్రకాష్, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



మాజీ ఎమ్మెల్సీ సత్యనారాయణకు ఘన నివాళులు



నవతెలంగాణ-సంగారెడ్డి

తెలంగాణ ఉద్యమకారుడు, మాజీ ఎమ్మెల్సీ ఆర్. సత్యనారాయణ మరణం ఉద్యమకారులకు తీరనిలోటు అని తెలంగాణ ఉద్యమకారుడు బీ ఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బీరయ్య యాదవ్ అన్నారు. సోమవారం స్థానిక గోకుల్ గార్డెన్స్‌లో దశదినకర్మ కార్యక్రమం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బీరయ్య యాదవ్ మాట్లాడుతూ ఆర్ సత్యనారాయణ తెలంగాణ ఉద్యమంలో ఆయన పాత్ర మరువలేనిదని, ఆయన జర్నలిస్ట్ గా ప్రజలకు చాలా సేవ చేశారన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టి పి టి ఎఫ్ మాజీ అధ్యక్షులు అశోక్ కుమార్, బహుజన సంఘాల నాయకులు కొండాపురం జగన్, జైపాల్ నాయక్,రాజేందర్ నాయక్, గౌతమ్ రెడ్డి, నర్సింహ రెడ్డి, జిట రవి, దుర్గాప్రసాద్, అశోక్, కృష్ణమూర్తి, కెంపుల రాజు, ఉద్యమకారులు పాల్గొన్నారు.

హీరా గ్రూప్ వారి సేవలు చిరస్మనీయం

- టిఎస్ఐడిసి మాజీ చైర్మన్ మహమ్మద్ తన్వీర్

నవతెలంగాణ-జహీరాబాద్



హీరా గ్రూప్ వారు గ్రామీణ ప్రాంతాల్లో సైతం సేవా దృక్పథంతో విద్యాసంస్థలు నిర్వహించడం ఎంతో అభినందించదగ్గ విషయమని మాజీ టీఎస్ ఐడీసీ చైర్మన్ మహమ్మద్ తన్వీర్ అన్నారు. ఆదివారం హిర గ్రూప్ స్కూల్ మొదటి వార్షిక ఉత్సవం సందర్భంగా న్యాల్కల్ మండలం హద్నూర్ గ్రామంలో జామే మజీద్ గ్రౌండ్లో హీరా స్కూల్ మొదటి వార్షిక ఉత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టి జి ఐ డి సి మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్, స్కూల్ డైరెక్టర్ ముఫ్తీ సుబ్బుర్ సబ్ స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మొహమ్మద్ తన్వీర్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అందుకోవాలని అందుకు ఉపాధ్యాయులు తమ వంతు చొరవ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మక్సుద్ మియా, అక్బర్ ,అక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

పంచవటి క్షేత్రంలో భక్తుల కిటకిట

నవతెలంగాణ-న్యాల్‌కల్

వసంత పంచమి వేడుకల సందర్భంగా రాఘవపూర్ శివారులో పవిత్ర మంజీరా నది ఒడ్డున పంచవటి క్షేత్రం భక్తజనంతో పోటెత్తింది. వసంత వసంత పంచమి వేడుకలు ఆలయ సద్గురు స్థాపిత కాశీనాథ్ బాబా ఆధ్వర్యంలో కొనసాగాయి. వసంత పంచమి అక్షరాభ్యాసం చేసేందుకు తెలుగు, కర్ణాటక రాష్ట్రాలతో పాటు పరిసర పట్టణాల నారాయణఖేడ్, అందోల్, జహీరాబాద్ గ్రామాల నుంచి వచ్చిన భక్తులు, ప్రజలు చిన్నారులతో ఆలయ ప్రాంతం పోటెత్తింది. మంజీరా గంగా నది భక్తులు పుణ్య స్థానాలు చేశారు. ఆలయంలో సరస్వతి సూర్య భగవాన్ సాయి బాబా గంగ మాత, ఆలయంలో దేవతలను భక్తులు దర్శించుకునేందుకు బారులు తీరారు. ఈ కార్యక్రమంలో బర్దిపూర్ వైరాగ్య శిఖామణి అవధూత గిరి మహారాజ్, కాశీ నాథ్ బాబా ఆధ్వర్యంలో జరిగాయి. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జహీరాబాద్ రూరల్ సీఐ జక్కుల హనుమంతు పర్యవేక్షణలో పోలీసులు భద్రత చర్యలు చేపట్టారు .



మాజీ కౌన్సిలర్ నసీరుద్దీన్‌కు కాలనీవాసుల సన్మానం

నవతెలంగాణ-సదాశివపేట

సదాశివపేట పట్టణంలోని నాల్గవ వార్డు ప్రజలు మాజీ కౌన్సిలర్ నశ్రీన్ నసీరుద్దీన్‌ను ఐదు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శాలువా కప్పి పూలమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా నసీరోద్దీన్ మాట్లాడుతూ నాల్గవ వార్డు ప్రజలకు రుణపడి ఉంటానన్నారు. వార్డు ప్రజలు మాట్లాడుతూ ప్రజలకు నసీరోద్దీన్ ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వార్డును ఎంతగానో అభివృద్ధి పరిచారన్నారు. వార్డులో మురికి కాలువలు, రోడ్ల ఇబ్బందులను తొలగించారన్నారు. ఈ కార్యక్రమంలో డప్పు నర్సింలు, బాబేష్, కరీం, కామీల్,రహమత్, మోసిన్, ఖదీర్, మహబూబ్, షారు,వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



మహా కుంభమేళాకు బయలుదేరిన భక్తులు

నవతెలంగాణ-సంగారెడ్డి

శ్రీ కాశీ విశ్వేశ్వర దేవస్థానం కల్పగూరు నుంచి మహా కుంభమేళా, ప్రయాగ్రాజ్‌కు సోమవారం 30 మంది భక్తులు, ఆత్మకూరు నుంచి 20 మంది వివిధ గ్రామాల నుంచి మొత్తం మీద 100 మంది భక్తులు తరలివెళ్లారు. శ్రీ గడ్డమీద ఈశ్వర్, కాల్వగడ్డ సత్యనారాయణ ఆధ్వర్యంలో రెవెన్యూ కాలనీ హనుమాన్ దేవస్థానం, సంగారెడ్డి నుండి మహా కుంభమేళలో పాల్గొనడానికి భక్తులు బయలుదేరారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
మెదక్
మంగళవారం | 04 ఫిబ్రవరి 2025 | www.navatelangana.com

అంగన్వాడీ కేంద్రంలో సామూహిక అక్షరాభ్యాసం



నవతెలంగాణ-వెల్దుర్తి

వసంత పంచమిని పురస్కరించుకొని మండల పరిధిలోని కుకునూర్ ధర్మారంతో పాటు మండల వ్యాప్తంగా అంగన్వాడి కేంద్రాల్లో సామూహిక అక్షరాభ్యాసాన్ని సోమవారం అంగన్వాడి టీచర్లు సిద్ధమ్మ రమణ నిర్వహించారు. అంగన్వాడి కేంద్రానికి వచ్చే చిన్నారులకు బాహ్య ప్రపంచాన్ని తెలియజేస్తూ ఓం నమో సరస్వతియే నమః అంటూ విద్యార్థులతో చదివి వినిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు చిట్టి చిట్టి చేతులతో సరస్వతి అమ్మవారిని స్మరిస్తూ పలకలపై ఓం సరస్వతీ నమః అనే అక్షరాలను వల్లివేసించారు. తోటి విద్యార్థులతో ఎలా ప్రవర్తించాలి,ప్రపంచ స్థితిగతులపై అవగాహన కల్పించారు. సరస్వతి అమ్మవారి స్తోత్రాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వచ్చే చిన్నారులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఇద్దరు కేంద్ర మంత్రులు రాజీనామా చేయాలి

- బ్లాకు కాంగ్రెస్ అధ్యక్షులు హఫీజ్ మొల్సాబ్



నవతెలంగాణ-మెదక్

బడ్జెట్ కేటాయింపులో తెలంగాణ రాష్ట్రాన్ని చిన్న చూపు చూసినందుకు కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లు రాజీనామా చేయాలనీ మెదక్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హాఫిజ్ మొల్సాబ్ డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కలు ప్రధాన మంత్రిని, కేంద్ర మంత్రులను కలసినా పట్టించుకోలేదని దుయ్య భట్టారు, 8 మంది ఎంపీలు ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నా ఫలితం శూన్యమన్నారు. బడ్జెట్ విషయంలో తమతో కలిసి బీఆర్ఎస్ పోరాటం చేయాలన్నారు రాజకీయాలకతీతంగా మోడీపై యుద్ధం ప్రకటించాలన్నారు

వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్సీ



నవతెలంగాణ-మెదక్

మెదక్ మండలం మంబోజీపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ప్రభాకర్ కుటుంబ సభ్యుల వివాహనికి ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి, బీఆర్ఎస్ నియోజకవర్గా ఇంచార్జ్ కంఠారెడ్డి తిరుపతి రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

చట్ట ప్రకారం ఫిర్యాదులను పరిష్కరించాలి

- ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి



నవతెలంగాణ-మెదక్

చట్ట ప్రకారం ఫిర్యాదులను పరిష్కరించాలని ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి అధికారులకు సూచించారు. మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్.పి.డి.ఉదయ్ కుమార్ రెడ్డి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశామన్నారు. అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత పోలీసుస్టేషన్‌ల ఎస్ఐ, సిఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని పరిష్కారానికి సూచనలు చేశారు. ప్రజలు నిర్భయంగా మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు చేయకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేలా, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందన్నారు.

దళిత వాడల అభివృద్ధికి నిధులు మంజూరు

- ఎమ్మెల్యే సునీత రెడ్డి

నవతెలంగాణ-నర్సాపూర్ : నర్సాపూర్ నియోజకవర్గంలోని వంద 172 గ్రామాల్లోని దళిత కాలనీలా అభివృద్ధికి జీవో ఆర్టి నెంబర్ 78 ద్వారా రూ.10. 4 కోట్లు మంజూరు అయినట్లు ఎమ్మెల్యే సునీత రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం ఆమె మాట్లాడుతూ ఈ నిధులతో దళిత కాలనీలలో సీసీ రోడ్లు, మురికి కాలువలు నిర్మిస్తామని తెలిపారు.

లక్ష డప్పుల గోడపత్రిక ఆవిష్కరణ



నవతెలంగాణ-వెల్దుర్తి : ఎస్సీ వర్గీకరణ సాధనే లక్ష్యంగా వేల గొంతుకలు లక్ష డప్పుల గోడ పత్రిక సోమవారం మాసాయిపేట మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ నాయకుడు మాసాయిపేట యాదగిరి మాదిగ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ నెల ఏడో తారీఖున హైదరాబాదులో నిర్వహించనున్న వేల గొంతుకలు, లక్ష డప్పుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ప్రభుత్వం సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఎస్సీ వర్గీకరణ చేయాలని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు మందకృష్ణ మాదిగ సారథ్యంలో సుదీర్ఘ పోరాటం చేయడం జరిగిందన్నారు. ఎస్సీల వర్గీకరణ చేయడమే లక్ష్యంగా ఈ పోరాటం చేయడం జరుగుతుం దన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేసిన బిల్లును రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేసి మాదిగలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ చేయని యెడ ల తెలంగాణ వ్యాప్తంగా ఉన్న మాదిగలతో కలిసి ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యాప్తంగా ఉన్న మాదిగలు పాల్గొన్నారు.

బడ్జెట్ కేటాయింపుల్లో రాష్ట్రానికి అన్యాయం

- మెదక్ జిల్లా మైనార్టీ కాంగ్రెస్ చైర్మెన్ షేక్ మజహర్



నవతెలంగాణ-టేక్మాల్

బడ్జెట్ కేటాయింపులో తెలంగాణ రాష్ట్రాన్ని చిన్న చూపు చూసినందుకు కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లు రాజీనామా చేయాలనీ మెదక్ జిల్లా మైనార్టీ కాంగ్రెస్ చైర్మెన్ షేక్ మజహర్ డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్కలు వెళ్లి ప్రధాన మంత్రిని, కేంద్ర మంత్రులను కలసిన పట్టించుకోలేదని దుయ్య భట్టారు, 8మంది ఎంపీలు, 2 కేంద్ర మంత్రులు ఉన్న ఫలితం శూన్యమన్నారు. 2 ఎంపీ ఉన్న పొరుగు రాష్ట్రము రూ.30వేల కోట్లు కేటాయించారు. అందుకే వారు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. బడ్జెట్ విషయంలో తమతో కలిసి బీఆర్ఎస్ కేంద్రంపై పోరాటం చేయాలన్నారు. రాజకీయలకు అతీతంగా మోడీపై యుద్ధం ప్రకటించాలన్నారు.

బీజేపీ జిల్లా అధ్యక్షులుగా వాల్దాస్ మల్లేష్ గౌడ్

- హర్షం వ్యక్తం చేసిన నర్సాపూర్ బీజేపీ నాయకులు



నవతెలంగాణ-నర్సాపూర్

బీజేపీ మెదక్ జిల్లా అధ్యక్షులుగా నర్సాపూర్ పట్టణానికి చెందిన వాల్దాస్ మల్లేష్ గౌడ్‌ను నియమిస్తూ బీజేపీ రాష్ట్ర ఎన్నికల అధికారి ఎండల లక్ష్మీనారాయణ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ బీజేపీని మెదక్ జిల్లాలో గ్రామ గ్రామాన బలోపేతం చేసేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వ పథకాలను గ్రామాల్లో వివరిస్తూ పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు. ప్రతి ఒక్కరిని కలుపుకొని పోయి పార్టీని ముందుకు తీసుకువెళ్తానన్నారు. తన నియామకానికి కృషి చేసిన రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు

- రూ.35 కోట్లతో ప్రణాళికలు
- ఫిబ్రవరి 4న సమావేశం
- ట్రాన్స్‌కో ఎస్ఈ ఏ. శంకర్

నవతెలంగాణ-మెదక్ : జిల్లాలో విద్యుత్ అంతరాయం లేకుండా సరఫరా చేసేందుకు పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని ట్రాన్స్కో ఎస్ఈ ఏ శంకర్ తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ మెదక్ జిల్లా సర్కిల్ విద్యుత్ శాఖకు సంబంధించి ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్, మే జూన్ 2025 వేసవికాలంలో గృహ విద్యుత్ అవసరాలు, ఇండస్ట్రియల్ లోడ్స్, అగ్రికల్చర్ లోడ్స్, తీర్చడానికి ఎలాంటి విద్యుత్ అంతరాయలు లేకుండా తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. విద్యుత్ శాఖ మెదక్ జిల్లా, రూ 35.09 కోట్లతో ప్రణాళికలను రూపొందించినట్లు తెలిపారు. జిల్లా విద్యుత్ వినియోగదారులతో ఇండస్ట్రియల్ యజమానులతో, వ్యవసాయ రైతులతో ఫిబ్రవరి 4న ట్రాన్స్‌కో ఎస్ఈ కార్యాలయంలో మధ్యాహ్నం 3గంటలకు సమావేశం ఏర్పాటు చేయనునట్లు తెలిపారు. జిల్లాలో ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు ఉన్న తన దృష్టికి తేవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వెంటనే మరమ్మతు చేసేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలని కోరారు.

అంగన్వాడీ కేంద్రాన్ని వేరొక చోటుకు మార్చండి

- జిల్లా సంక్షేమ అధికారి హైమవతి
- లింగోజీగూడ అంగన్వాడీ కేంద్రం పరిశీలన

నవతెలంగాణ స్పందన



నవతెలంగాణ- శివ్వంపేట

పూర్తిగా శిథిలావస్థలో ఉండి, పెచ్చులూడిపోతున్న లింగోజీగూడ అంగన్వాడీ కేంద్రాన్ని జిల్లా సంక్షేమ అధికారిణి హైమవతి సోమవారం సందర్శించారు. విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని శిథిలావస్థ భవనం నుంచి వెంటనే సురక్షిత భవనంలోకి మార్చాలని అధికారులను ఆమె ఆదేశించారు. జనవరి 27న నవతెలంగాణలో ప్రచురితమైన " "లింగోజీగూడలో అంగన్వాడీ భవనాన్ని నిర్మించండి" కథనానికి స్పందించిన జిల్లా సంక్షేమ అధికారిణి హైమావతి అర్ధాంతరంగా బెస్ మెంట్ స్థాయిలో ఆగిపోయిన అంగన్వాడీ భవనాన్ని భవనాన్ని పరిశీలించి, జిల్లా కలెక్టర్‌కు నివేదిక అందజేస్తామన్నారు. గ్రామంలో అంగన్వాడీ కేంద్రం నిర్వహణకు అవసరమైన అద్దె భవనం కోసం గ్రామస్తులతో కలిసి గ్రామంలోని అన్ని భవనాలను పరిశీలించారు. గ్రామస్తులతో చర్చించి అంగన్వాడీ నిర్వహణ కోసం అద్దె భవనం సమాకూర్చాలని సూచించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రానికి గర్భిణీలు, చిన్నారుల కోసం సరఫరా చేస్తున్న కోడిగుడ్లను, అంగన్వాడీ రికార్డులను ఆమె పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ నర్సాపూర్ సెక్టార్ సీడీపీఓ హేమభార్గవి, సూపర్ వైసర్ సంతోష, పంచాయతీ కార్యదర్శి మహిపాల్, అంగన్వాడీ టీచర్ సంధ్ర కవిత,ఆయా సుజాత, డాక్టర్ సుదర్శన్, రాయిని రాములు, నాగ్యారి శ్రీనివాస్, బాసంపల్లి నర్సిములు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

మండలానికో పోలింగ్ కేంద్రం

- టీచర్స్, గ్రాడ్యుయేట్ వేరువేరుగా ఓటింగ్
- అనుమతులు తీసుకొని ఎన్నికల ప్రచారం చేయాలి
- మెదక్ కలెక్టర్ రాహుల్ రాజ్



నవతెలంగాణ-నిజాంపేట

ప్రతి మండలానికి ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ అన్నారు. మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో పర్యటించి రిజిస్ట్రేషన్లు ఎలా జరుగుతున్నాయని తహసిల్దార్ సురేష్ కుమార్‌ను అడిగి తెలుసుకున్నారు. ఎన్ని నిమిషాలకు ఒక రిజిస్ట్రేషన్ అవుతుందని అడగడంతో 20 నిమిషాలకు ఒక రిజిస్ట్రేషన్ అవుతుందని ఆపరేటర్ రవి తెలిపారు. అనంతరం జెడ్పీహెచ్ఎస్‌ను కలెక్టర్ సందర్శించారు. పాఠశాలలో గల సౌకర్యాలను, బాత్రూం లు గదులలో ఫ్యాన్లు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ప్రతి ఒక్కరు ఎన్నికల నియమావళిని పాటించాలన్నారు. ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీచర్స్, గ్రాడ్యుయేట్ ఓటింగ్ వేరువేరుగా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రాజకీయ పార్టీల అభ్యర్థులు, ఇండిపెండెంట్ అభ్యర్థులు మెదక్ ఆర్డిఓ, తూప్రాన్ ఆర్డీవో, నర్సాపూర్ ఆర్డీవోల వద్ద ఎన్నికల ప్రచారానికి అనుమతులు తీసుకోవాలన్నారు. ఆర్డీవోలు నిరంతరం ఎన్నికల నియమావళిని పర్యవేక్షిస్తారన్నారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సురేష్ కుమార్, రెవెన్యూ సీనియర్ అసిస్టెంట్ రమేష్, ఆర్ఐ ఇమద్, కంప్యూటర్ ఆపరేటర్ శ్రీకాంత్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు పంజా మహేందర్, నసీరుద్దీన్, వెల్దుర్తి వెంకటేష్ గౌడ్, రవీందర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

శేరిపల్లి గ్రామంలో ఉచిత పశువైద్య శిబిరం



నవతెలంగాణ-టేక్మాల్

టేక్మాల్ మండలం పరిధిలోని శేరిపల్లి గ్రామంలో పాడి రైతులు తమ పశువుల పెంపకం పోషణలో తగు జాగ్రతలు తీసుకోవాలని వేల్పుగొండ పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ సౌమ్య సూచించారు. సోమవారం పశు సంస్థ ఆధ్వర్యంలో పశు సంవర్ధక శాఖ సహకారంతో గ్రామంలో నిర్వహించిన పశువైద్య శిబిరంలో ఆమె పాల్గొని మాట్లాడారు. నూతన సాంకేతికతను తక్కువ ఖర్చుతో రైతు ముంగిట్లో చేర్చి 90 శాతం కచ్చితంగా అధిక పాల దిగుబడి సామర్థ్యం గల మేలు జాతి ఆడదూడలు పుట్టించి వాటి ద్వారా రైతులు ఆదాయం పెంపొందిస్తున్నామన్నారు. తక్కువ సమయంలో మేలు జాతి అభివృద్ధి చేయడం లింగ నిర్ధారిత వీర్య నాలిక వినియోగం వలన 90శాతం కంటే ఎక్కువ మేలు జాతి ఆడ దూడలు పుట్టి మందలో ఆవులు గేదెల సంఖ్య గణనీయంగా పెరిగి రైతులకు పోషణ, లాభసాటిగా మారుతుందన్నారు. గేదెల్లో ముర్ర, ఆవుల్లో, సాయి వాల్, గిర్,జెర్సీ సంకరజాతి వీర్య నాలికలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఒక లింగ నిర్ధారణ వీర నాలిక ధర 675 రూ" సబ్సిడీ వాటా రైతు వాటా 250రూ" ఒక పశువు వరుసగా రెండుసార్లు లింగ నిర్ధారణ వీర్యంతో కృత్రిమ గర్భధారణ చేసినప్పటికీ చూలు కట్టకపోతే రైతుకు రెండు సార్లు చెల్లించిన వాటా ధనం 500 తిరిగి రైతు అకౌంట్లో తెలంగాణ పశుగణాభివృద్ధి సంస్థ జమ చేస్తుందన్నారు. మొదటి కృత్రిమ గర్భధారణ విఫలమై రెండో కృత్రిమ గర్భధారణ ద్వారా మగ దూడ జన్మిస్తే రూ.250 లు తిరిగి రైతుకు జమ చేయబడుతుందన్నారు. ఈ శిబిరంలో 16 పశువులకు గర్భకోశ పరీక్షలు 18 పశు వులకు సాధారణ చికిత్సలు 13దూడలకు నట్టల నివారణ మందులు వేయడం జరిగిందన్నారు. టేక్మాల్ మండల పశువైద్య జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ హనుమంతు,సిబ్బంది ఆనంద్ కుమార్ కృష్ణ గోపాల మిత్రులు కే దేవరాజ్, డి.రవీందర్, ఎం దీపక్ కుమార్ పాడి గ్రామస్తులు పాల్గొన్నారు.

అల్ ఇండియా పోలీస్ క్రీడలకు మెదక్ క్రీడాకారుడు

- అభినందించిన ఎస్పి .డి.ఉదయ్ కుమార్ రెడ్డి



నవతెలంగాణ-మెదక్

హైదరాబాద్‌లో జరిగిన తెలంగాణ రాష్ట్ర పోలీస్ క్రికెట్ టీం ఎంపికలో 33 జిల్లాలకు చెందిన పోలీస్ క్రీడాకారులు దాదాపు 250 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. అందులో మెదక్ జిల్లాకు చెందిన కానిస్టేబుల్ యం.సాయి కుమార్ పాలోని తెలంగాణ పోలీస్ క్రికెట్ టీంకు సెలెక్ట్ అయ్యారు. ఫిబ్రవరి 7 నుంచి ఫిబ్రవరి 12 వరకు బెంగళూరులో జరుగనున్న క్రికెట్ టొర్నమెంట్లో సాయికుమార్ పాల్గొంటారు. తెలంగాణ పోలీస్ క్రికెట్ టీంకు ఎంపిక అయినందుకు యం.సాయి కుమార్‌ను జిల్లా ఎస్పి డి. ఉదయ్ కుమార్ రెడ్డి అభినందించారు.

గురుకులంలో క్యాలండర్‌ను అందజేసిన జర్నలీస్టులు



నవతెలంగాణ-మెదక్

మెదక్ పట్టణంలోని ప్రభుత్వ మైనారిటీ గురుకుల బాలికల కళాశాలలో సోమవారం తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ టి యు డబ్ల్యూ జేయు నాయకులు క్యాలండర్‌ను అందజేశారు. మహ్మద్ రియాజుద్దీన్, సయ్యద్ సబ్దర్ అలి, మహ్మద్ ఇంతియజుద్దిన్, మహ్మద్ యూసుఫ్ అలి, కళాశాలలో మెదక్, సిద్దిపేట జిల్లాల ఆర్. ఎల్. సి. సుధారాణి, అకాడమిక్ కోఆర్డినేటర్ ఏ .సి .ఓ వసీముద్దీన్, కళాశాల ప్రిన్సిపాల్ సురేఖలకు మర్యాదపూర్వకంగా కలిసి టియుడబ్ల్యూజేయు క్యాలెండర్‌ను అందజేశారు. ఈ సందర్భంగా రియాజుద్దీన్ మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి యూనియన్ కట్టుబడి ఉందన్నారు. ఆ దిశగా అనేక కార్యక్రమాలు చేపట్టినట్లు ఆయన వివరించారు. అనారోగ్యానికి గురైన జర్నలిస్టులకు పెన్షన్ ఇప్పించేందుకు తీవ్రంగా కృషి చేస్తున్నామని స్థానిక ఎమ్మెల్యేతో చర్చించి ప్రయత్నాలు ముమ్మరం చేశామని పేర్కొన్నారు. పిల్లి కొట్టాలలో ఉన్నడబుల్ బెడ్ రూమ్ కాలనీలో మౌలిక సౌకర్యాలు కల్పించాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. యూనియన్ తరపున రావాల్సిన పింఛన్ కోసం సైతం కోసం సైతం కృషి చేస్తున్నామని తెలిపారు.

బాధిత కుటుంబాలకు మరింత సహకారం

- మాజీ జెడ్పీటీసీ మహేష్ గుప్త



నవతెలంగాణ-శివ్వంపేట

గ్రామాలలో ఆపదలో ఉన్న బాధిత కుటుంబాలకు మరింతగా సహకారం అందిస్తానని జిల్లా పరిషత్ మాజీ ప్రణాళిక సంఘం మాజీ సభ్యులు, శివ్వంపేట మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త అన్నారు. శివ్వంపేటకు చెందిన గ్రామపంచాయతీ కార్మికురాలిగా గతంలో విధులు నిర్వహించి, ఇటీవలే అనారోగ్యంతో మరణించిన బౌరంపేట ముత్తమ్మ కుటుంబానికి మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త తన స్వంతంగా రూ.5వేల ఆర్థిక సాయంతో పాటు ఒక నెలకు సరిపడే నిత్యావసర సరుకులను కూడ గ్రామ కమిటీ అధ్యక్షులు లక్ష్మీనర్సయ్య, మాజీ ఉపసర్పంచ్ బాసంపల్లి రామగౌడ్, పద్మవెంకటేష్, నాయకులు బాధిత కుటుంబానికి సోమవా రం అందజేశారు. ఈ సందర్భంగా మహేష్ గుప్త మాట్లాడు తూ బాధిత కుటుంబాలను బాధ్యతతో ఆదుకుంటానన్నారు. బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన మహేష్ గుప్తకు దళిత సంఘం నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో కుంట లింగం, ఎర్ర పోచయ్య, పెద్దకోళ్ల ప్రవీణ్, పెద్దకోళ్ల ప్రశాంత్, నవీన్, జగదీశ్, పెద్దకోళ్ల పోచయ్య కుంట మైసయ్య, తదితరులు పాల్గొన్నారు.

బడ్జెట్‌లో రాష్ట్రానికి తీవ్ర అన్యాయం

- తాజా మాజీ జెడ్పీటీసీ కృష్ణా రెడ్డి



నవతెలంగాణ-నార్సింగి

మండలంలో తాజా మాజీ జెడ్పీటీసీ కృష్ణారెడ్డి సోమవారం పర్యటించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రజలకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం బడ్జెట్లో అన్ని రంగాల్లో శూన్యం ఇచ్చిందన్నారు. జాతీయ ఖజానాకు గణనీయమైన సహకారం అందించినప్పటికీ తెలంగాణకు నిర్లక్ష్యం చేసిందన్నారు. రాష్ట్రం నుంచి రాష్ట్ర ప్రజలు బీజేపీ, కాంగ్రెస్‌లకు 8-8 ఎంపీ సీట్లు అందించినా ప్రయోజనం లేకుండా పొయిందని వాపోయారు. సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రయోజనాలను కాపాడకుండా, బడ్జెట్‌లో రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై ప్రశ్నించకుండా, బీజేపీతో రహస్య ఒప్పందాలు కుదుర్చుకున్నారా అని ప్రశ్నించారు. కాంగ్రెస్, బీజేపీ దొందూ దొందే అని, రాష్ట్ర ప్రజల అన్ని విషయాలు గమనిస్తున్నారని, సమయం వచ్చినప్పుడు తగిన బుద్ధి చెబుతారన్నారు. ప్రజా శ్రేయస్సు కొరకు బీఆర్ఎస్ ప్రజల తరపున పోరాడడానికి ఎల్లప్పుడూ ముందు ఉంటుందని కృష్ణారెడ్డి అన్నారు.

పెద్ద తాండాలో జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు



నవతెలంగాణ-నార్సింగి

మండలంలోని పెద్ద తాండాలో సేవా లాల్ జగదాంబ ఆలయం 14వ వార్షికోత్సవం సందర్భంగా పెద్ద తాండా యువకులు నరేష్, మహేష్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నారు. పోటీలను తాజా మాజీ జెడ్పీటీసీ కృష్ణారెడ్డి సేవా లాల్ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి, అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకొని టాస్ వేసి క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కృష్ణా రెడ్డి మాట్లాడుతూ యువకులు చదువుతోపాటు క్రీడలలో కూడా రాణించాలని యువకులతోనే గ్రామాల్లో అభివృద్ధి సాధ్యమని, చదువులతో పాటు గ్రామ అభివృద్ధిపై కూడా దృష్టి పెట్టాలని అన్నారు. జిల్లా స్థాయి నుంచి 30 జట్లు పోటీలలో పాల్గొనడం చాలా సంతోషకరమని, క్రీడాకారులు ఎలాంటి గొడవలకు తావివ్వకుండా క్రీడా స్ఫూర్తితో ఆడాలని, తమ ప్రతిభను చాటి జాతీయ అంతర్జాతీయ స్థాయిలో కూడా రాణించాలని యువకులను కోరారు. కబడ్డీ పోటీలకు ఆర్థిక సహకారం అందించిన కృష్ణా రెడ్డికి తాండా యువకులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మైలారం బాబు, మాజీ సర్పంచ్ చత్రియా నాయక్, పార్టీ గ్రామ అధ్యక్షుడు బాషా నాయక్, తదితరులు పాల్గొన్నారు.

పెద్దమ్మ తల్లి దేవాలయ గడప ప్రతిష్టాపన

- హజరైన ఎమ్మెల్సీ బండ ప్రకాష్



నవతెలంగాణ-మనోహరాబాద్

ముదిరాజ్ కుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మ తల్లి దేవాలయ నిర్మాణ కార్యక్రమాలను ముదిరాజ్ సంఘం ఆద్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. కాళ్ళాకల్ సర్పంచ్ నత్తి మల్లేష్ ముదిరాజ్, కాళ్ళాకల్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కరాటే మల్లేషం ముదిరాజ్, ఉపాధ్యక్షులు నరేష్ ముదిరాజ్‌ల ఆద్వర్యంలో నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. సోమవారం పెద్దమ్మ దేవాలయ గడప ప్రతిష్టా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గడప ప్రతిష్టా కార్యక్రమానికి ఎమ్మెల్సీ బండ ప్రకాష్, ముదిరాజ్ మహా సభ రాష్ట్ర నాయకులు కొట్టాల యాదగిరిలు హజరై ప్రతిష్టను చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు వారిని ఘనంగా సన్మానించారు. అనంతరం ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాళ్ళాకల్ సర్పంచ్ నత్తి మల్లేష్‌ముదిరాజ్, మాజీ ఎంపీటీసి నత్తి లావణ్య, నాయకులు దాసరి నరేస్‌ముదిరాజ్, నాగభూషం, పంజా భిక్షపతి ముదిరాజ్, ఊట్ల సత్యనారాయణ, దండు సత్యనారాయణ, నత్తి వెంకటేష్‌ముదిరాజ్, రమేష్‌లతో పాటు అధిక సంఖ్యలో నాయకులు ముదిరాజ్ మహా సభ నాయకులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

చాకరిమెట్ల అభివృద్ధికి మరింత కృషి

- ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి



నవతెలంగాణ-శివ్వంపేట :

ఉమ్మడి మెదక్ జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శివ్వంపేట మండలం చిన్నగొట్టిముక్కుల చాకరిమెట్ల సహకార ఆంజనేయ స్వామి దేవాలయ అభివృద్ధికి మరింత కృషి చేస్తానని నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం చాకరిమెట్లలో ఆంజనేయ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి బిల్వార్చన, నవగ్రహ పూజలు నిర్వహించి, ఆలయ ప్రాంగణంలోని శ్రీసీతారామచంద్ర స్వామిని దర్శించుకుని పూజలు చేశారు. సత్యనారాయణ వ్రత మండపంలో స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ పౌండర్ చైర్మెన్ ఆంజనేయ శర్మ, ఈఓ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు ఎమ్మెల్యే సునీతారెడ్డికి ఆలయ మర్యాదలతో ప్రత్యేక స్వాగతం పలికారు. ఈకార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు శాస్త్రుల దేవదత్తు శర్మ, శ్రీవాస్తవ శర్మ, చండిక శర్మ, సిబ్బంది రామకృష్ణ, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సిద్దిపేట
4
మంగళవారం | 04 ఫిబ్రవరి 2025 | www.navatelangana.com

ఎంపీటీసీల సెగ్మెంట్ ఓటర్ జాబితా ప్రదర్శన



నవతెలంగాణ-మద్దూరు

మద్దూరు, దూళ్మిట్ట మండలాల్లోని ఎంపీటీసీల సెగ్మెంట్ గ్రామాల ఓటర్ జాబితాలను ప్రదర్శించినట్లు ఎంపీడీవో రామ్మోహన్ సోమవారం విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్దూరు, మండలంలో ఏడు ఎంపీటీసీ సెగ్మెంట్ దూళ్మిట్ట, మండలంలో ఐదు ఎంపీటీసీ సెగ్మెంట్లతో ఓటర్ జాబితాలను తయారు చేసినట్లు తెలిపారు. మద్దూరు, మండల ఎంపీటీసీ సెగ్మెంట్ స్థానాలు 1 అర్జున్ పట్ల, కమలాయపల్లి, 2.గాగిల్లాపూర్, నర్సాయపల్లి, వల్లంపట్ల, 3.రేబర్తి, వంగపల్లి, 4.మద్దూరు, 5.లద్నూరు, ధర్మారం, 6.సలాక్ పూర్, 7.మర్మముల, దూళ్మిట్ట మండలంలో ఎంపీటీసీ సెగ్మెంట్ లు 1.జాలపల్లి, లింగాపూర్,2. దూళ్మిట్ట, 3.బెక్కల్,తోర్నాల, 4.కొండాపూర్, దుబ్బ తండా, హనుమతండ, కూటిగల్, రెడ్యానాయక్ తండ, 5.బైరాన్ పల్లి, గ్రామాలతో ఓటర్ల జాబితాను సిద్ధం చేసి ప్రదర్శనకు వేసినట్లు ఆయన తెలిపారు.

జనాభా ప్రాతిపదికన బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలి



నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్

కుల గణన సర్వే ఆధారంగా జనాభా ప్రాతిపదికన బీసీలకూ రిజర్వేషన్ కల్పించి స్థానిక సంస్థ ఎన్నికలు నిర్వహించాలని బీసీ హక్కుల సాధన సమితి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ఎగ్గోజు సుదర్శనాచారి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సామాజిక ఆర్థిక, రాజకీయ రంగాలన్నింటిలో వివక్షకు నిర్లక్ష్యనికి గురైనట్లు పేర్కొన్నారు. బీసీ లందరూ సంఘటితమై రాజ్యాధికారంలో న్యాయమైన వాటా సాదించేందుకు పాలకులపై సమరశంఖం పూరించాలని పిలుపునిచ్చారు. దేశ జనగణనలో బీసీ కులగణన జరపాలని చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు.

ఎమ్మెల్సీ కవితను కలిసిన బీఆర్ఎస్ నాయకులు



నవతెలంగాణ-కొమురవెల్లి

జాగృతి అధ్యక్షురాలు, నిజామాబాద్ ఎమ్మెల్సీ కల్వ కుంట్ల కవితను కొమురవెల్లి మండల బీఆర్ఎస్ నాయకు లు కలిశారు. సోమవారం కరీంనగర్ పర్యటనకు వెళ్లుతున్న సందర్భంగా కొమురవెల్లి స్వాగత తోరణం వద్ద కల్వకుంట్ల కవితను మర్యాద పూర్వకంగా కలిసి మల్లన్న ఫోటోను అందించారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ మాజీ జెడ్పీటీసీ సభ్యులు సిలివేరు సిద్దప్ప, బీఆర్ఎస్ నాయకులు ఏర్పుల మహేష్, సార్ల కిష్టయ్య, ముత్యం నర్సింహులు గౌడ్, గొల్లపల్లి కిష్టయ్య, కొండ శ్రీధర్, కనకమల్లేశ్, గొల్లపల్లి ఆంజనేయులు, గజ్జె వెంకటేష్, విరాట్ బాబు తదితరులు పాల్గొన్నారు.

కర్కపట్లలో సరస్వతి విగ్రహ ఆవిష్కరణ



నవతెలంగాణ-మర్కుక్

మండలపరిధిలోని ప్రాథమికోన్నత పాఠశాల కర్కపట్లలో వసంత పం చమి పర్వదినాన్ని పుం స్కరించుకొని సోమవా రం సరస్వతి విగ్రహాన్ని వేద పండితుల మంత్రోచ్చారణలతో విగ్రహదాతలు మానుక ఆంజనేయులు, గద్దె నిర్మాణ దాత సార గణేశ్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. అనంతరం పాఠశాలకు బింగి శ్రీశైలం యాదవ్ కంప్యూటరను అందజేశారు. ఈ కార్యక్రమంలో తాజ మాజీ సర్పంచ్ గాజ నర్సింలు , గ్రామ పెద్దలు రుక్మారెడ్డి, నారాయణరెడ్డి, బింగి వెంకటేష్, బింగి నాగరాజు, పాలె స్వామి, బీమరి శివకుమార్, గిరిమిల్ల స్వామి, మైస వెంకటేష్, తదితరులున్నారు.

దళితుల భూములకు హద్దులు చూపించాలి



నవతెలంగాణ-సిద్దిపేటకలెక్టరేట్

దళితులకు పంపిణీ చేసిన భూమికి హద్దులు చూపించాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్ కార్యాలయం పరిపాలన అధికారి కె.అబ్దుల్ రెహమాన్‌కు డీబీఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్, డీబీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు భీమ్ శేఖర్ మాట్లాడుతూ..సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం రాజక్కపేట మదిర గ్రామం ఎల్లాపూర్‌కు చెందిన 12 దళిత కుటుంబాలకు భూమి కొనుగోలు పథకం కింద 2008లో 24 ఎకరాలు కొనుగొలు చేసి భూ పంపిణీ చేసి పట్టాలు ఇచ్చారన్నారు. భూమి దళితుల ఆధీనంలో ఉన్నప్పటి కీ మొత్తం భూమిని సర్వే చేసి వ్యక్తిగత హద్దులు చూపాలన్నారు.

విశ్రాంత ఉద్యోగులకు ఆటల పోటీలు

నవతెలంగాణ-సిద్దిపేట

విశ్రాంతి ఉద్యోగులకు మార్చి 2వ వారంలో సూర్యా పేట జిల్లా కోదాడ పట్టణంలో రాష్ట్ర స్థాయి ఆటల-పోటీలు, సాంస్కృతిక కార్యక్రమముల ఉత్సవాలు నిర్వహించబడునని, ఆసక్తి గలవారు ఈ నెల 10లోగా పేర్లు రాయించుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డు ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు అమ్మ చంద్రారెడ్డి సూచించారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఆసక్తి గల విశ్రాంత ఉద్యోగులు తాము పాల్గొనే అంశంను, తమ పేర్లతో లిస్టు పంపినచో నిర్వాహకులకు అంద జేయబడునని, లేదా ఆటల పోటీల నిర్వాకుల కోదాడ వారికి కూడా పంపించుకోవచ్చని తెలిపారు.

శ్రీవాణి స్కూల్లో వసంత పంచమి వేడుకలు



నవతెలంగాణ-సిద్దిపేట

సరస్వతి అమ్మవారి జన్మదినం సందర్భంగా శ్రీ వాణి స్కూల్ భారత్ నగర్‌లో అక్షరా భ్యాస కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ సీహెచ్. సత్యం మాట్లాడుతూ ప్రతి ఏడాది వసంత పంచమి రోజున పాఠశాలలో అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహిస్తామని, చిన్నారులకు అక్షరాభ్యాసం చేయిస్తే ప్రయోజకులవుతారని తల్లిదండ్రులకు నమ్మకమన్నారు. అనంతరం విద్యార్థులకు పలకలు, పుస్తకాలు, పెన్నులు అమ్మవారి ప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కృపాకర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

బీసీ కులగణనపై హర్షం



నవతెలంగాణ-బెజ్జంకి

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం బీసీ కుల గణన చేస్తామని ఇచ్చిన హామీ ప్రకారం కుల గణన పూర్తి చేసి శాసనసభలో బిల్లు ప్రవేశ పెడుతున్న సందర్భంగా కాంగ్రెస్ బీసీ సెల్ మండలాధ్యక్షుడు గూడెల్లి శ్రీకాంత్ సోమవారం హర్షం వ్యక్తం చేశారు. బీసీ కుల గణన బిల్లుతో రాజకీయ, విద్య, ఉపాధి రంగాలకు దోహదప డుతుందని బీసీ కుల గణన బిల్లు చారిత్రాత్మకమని శ్రీకాంత్ ఆనందం వ్యక్తం చేశారు. బీసీ కుల గణన పూర్తి చేసిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు బీసీ సెల్ పక్షాన శ్రీకాంత్ కృతజ్ఞతలు తెలిపారు.

పెండింగ్ పనులు పూర్తి చేయాలి



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోఉన్న పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని బీజేపీ గజ్వేల్ కార్యదర్శి.కొన్నె రాజశేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు మార్గమధ్యంలోని వదిలేసినట్లు అన్నారు. ముఖ్యంగా ఇందిరాపార్క్ నుండి కోట మైసమ్మ రోడ్డు, పాత ఎంపీడీవో కార్యాలయం వద్ద మురుగునీరు నిలిచిపోయింది వీటిని పూర్తి చేయాలన్నారు. 200 మీటర్లు పెండింగ్లో ఉన్న రింగ్ రోడ్డు పనులు పూర్తి చేసి గజ్వేల్ పట్టణంలో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని కోరారు. గజ్వేల్ పట్టణానికి నాలుగు కిలోమీటర్ల దూరంలో నిర్మించిన కొత్త బస్టాండ్ ను ఆర్టిఏ కార్యాలయంగా మార్చాలని కోరారు.

నేడు రూబీ నెక్లెస్ రోడ్‌పై సూర్య నమస్కారాలు

నవతెలంగాణ-సిద్దిపేట

సూర్య భగవానుని జయంతి పురస్కరించుకొని సామూహిక సూర్య నమస్కారాలు నిర్వహిస్తున్నట్లు వ్యాస మహర్షి సొసైటీ యోగా సొసైటీ యోగా గురువు తోట సతీష్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ మంగళవారం ఉదయము 5:50 లకురూబీ నెక్లెస్ రోడ్ కోమటి చెరువు వద్ద సామూహిక సూర్య నమస్కారాలు నిర్వహిస్తున్నామని, యోగాసాధకులు, ఆరోగ్య అభిలాషులందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

సాగర్ ముంపు బాధితులకు న్యాయం చేస్తాం

- అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్

నవతెలంగాణ-ములుగు

కొండపోచమ్మ సాగర్ ముంపు గ్రామమైన మామిడియాల గ్రామస్తులు తమకు పరిహారం కింద ప్యాకేజీలు,డబుల్ బెడ్ రూమ్ ఇల్లులు రాలేదని సోమవారం ములుగు తహసీల్దార్ కార్యాలయంలో అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్ కు వినతి పత్రం అందజేశారు. వారు అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్‌తో మాట్లాడుతూ మాకు ఏడు సంవత్సరాలు నుంచి రేపు మాపు అని టైం పాస్ చేస్తున్నారని, న్యాయంగా మాకు రావాల్సిన పరిహారాన్ని మాకు అందించాలని ఆయనను కోరారు. ఇప్పటికీ చాలాసార్లు సంవత్సరాల నుండి ఎమ్మార్వో, ఆర్డీవో,కలెక్టర్ కార్యాలయాల చుట్టూ తిరిగి మేము అలసిపోయామని ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ మా యందు కనికరపడి మాకు పరిహారం ఇప్పించాలని వారు అన్నారు. మమ్మల్ని ప్రభుత్వం గుర్తించడం లేదని గ్రామంలోని పెద్ద మనుషులు వారికి సంబంధించిన వారికి మాత్రమే పరిహారం ఇప్పించారని వారు అన్నారు. న్యాయబద్ధంగా మేము పోరాడుతున్నామని మాకు కచ్చితంగా మాకు రావాల్సిన పరిహారం ప్యాకేజీలు ప్రభుత్వం అందించాలని వేడుకున్నారు. ఇప్పటికైనా మాకు న్యాయబద్ధంగా ప్యాకేజీలు ఇప్పించాలని అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్ తో గోడు వెళ్లబుచ్చుకున్నారు.



అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్ స్పందిస్తూ..

కొండపోచమ్మ సాగర్ గ్రామస్తులకు న్యాయం చేస్తామని అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్ ములుగు తాసిల్దార్ కార్యాలయంలో ముంపు బాధితులతో మాట్లాడారు. త్వరలో మీ సమస్యలను తీరుస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఎవరు అధైర్య పడద్దని అందరికీ సమన్యాయం చేస్తామన్నారు.

సానుకూలంగా స్పందించిన ఎమ్మార్వో

సోమవారం ఎమ్మార్వో ఆరిఫాతో ముంపు బాధితులు ప్యాకేజీల గురించి చర్చించగా ఆమె సానుకూలంగా స్పందించారు ఆర్ డి ఓ, కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

తెలుగు సాహిత్యం అంబేద్కర్ ప్రభావంపై రెండు రోజుల సదస్సు

- ప్రజాస్వామిక రచయిత్రుల వేదిక జాతీయ అధ్యక్షురాలు రజిత

నవతెలంగాణ-సిద్దిపేట



ప్రజాస్వామిక రచయిత్రుల వేదిక ఆధ్వర్యంలో ఈనెల 8, 9న సిద్దిపేట పట్టణంలోని విపంచి కళానిలయంలో (బోయి విజయ భారతి ప్రాంగణం)లో తెలుగు సాహిత్యం అంబేద్కర్ ప్రభావం అంశంతో 16వ వార్షిక సదస్సు నిర్వహిస్తున్నామని, ఉమ్మడి తెలుగు రాష్ట్రాల నుంచి సాహితీ ప్రియులు, కవులు హాజరై విజయవంతం చేయాలని ప్రజాస్వామిక రచయిత్రుల వేదిక జాతీయ అధ్యక్షురాలు రజిత కోరారు. సోమవారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో సదస్సు కరపత్రాన్ని ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంబేద్కర్ రాసిన సాహిత్యం ఇప్పుడు తప్పనిసరి అధ్యయనం అవసరమని, ఆయన రాసిన సాహిత్యంపై రచనలు, ఉపన్యాసాలు, కవి సమ్మేళనం ఆధారంగా రెండు రోజులు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. 1985కు ముందు తెలుగు సాహిత్యంపై అంబేద్కర్ ప్రభావం, తదితర అంశాలపై చర్చించడం జరుగుతుందన్నారు. 8న ఉదయం 10 గంటలకు జెండా ఆవిష్కరణతో సదస్సు ప్రారంభమవుతుందని, రెండు రోజులు నందిని సిద్ధారెడ్డి, అల్లం నారాయణ, ఆచార్య మధు జ్యోతి, ఆచార్య ఐలయ్య, తదితరులు వివిధ అంశాలపై మాట్లాడుతారని, కవి సమ్మేళనం జరుగుతుందని తెలిపారు. ఎవరైనా గేయాలు, పాటలు రాసిన, పాడాలనుకున్న ఈనెల 5లోగా 9849234725, 9182873598, 9959414647 ఫోన్ నెంబర్లకు పంపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రరవే జాతీయ కోశాధికారి రామలక్ష్మి, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కాత్యాయని విద్మహే, కార్యదర్శి వర్గ సభ్యులు శాంతి, కార్యవర్గ సభ్యులు షహనాజ్ పాల్గొన్నారు.

తెలంగాణ ప్రజలను మోసగిస్తున్న కేంద్ర ప్రభుత్వం

- డీసీసీ అధ్యక్షులు నర్సారెడ్డి

నవతెలంగాణ-సిద్దిపేట

రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి నిధులు కేటాయించడంలో ఇక్కడి ప్రజలను మోసగిస్తుందని, దక్షిణాది రాష్ట్రాలను పట్టించుకోవడంలేదని డీసీసీ అధ్యక్షులు నర్సారెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాత బస్టాండ్ వద్ద బడ్జెట్‌లో తెలంగాణకు నిధులు కేటాయించకపోవడంపై నిరసన చేపట్టారు. కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం నుంచి ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులను ఉన్నప్పటికీ మన రాష్ట్రానికి నిధులు రాకపోవడం బాధాకరమన్నారు. మన రాష్ట్రానికి నిధుల కేటాయింపులో కేంద్ర ప్రభుత్వం సుముఖంగా లేదన్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కేంద్ర ప్రభుత్వం నిధులు



కేటాయించకపోవడంపై మాట్లాడాలని కోరారు. సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు నిధులు కేటాయించకపోవడం విచారకరమని, రాష్ట్రం బాగుపడాలంటే కేంద్రం నిధులు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తాడూరి శ్రీనివాస్, లక్ష్మి, అత్తు, ఖలీముద్దీన్, రియాజ్, ఆనంద్, వహీద్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు రూ.25 లక్షల నష్టపరిహారం చెల్లించాలి

- డీబీఎఫ్ జాతీయ కార్యదర్శిలి పి.శంకర్

నవతెలంగాణ-సిద్దిపేటకలెక్టరేట్

పని ప్రదేశంలో జరిగిన ప్రమాదంలో మరణించిన, గాయాల పాలైన అక్కన్న పేట మండలం గోవర్ధనగిరి ఉపాధి హమి కూలీల ఒక్కో కుటుంబానికి రూ.25 లక్షల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ డిమాండ్ చేశారు. సోమవారం సిద్దిపేట జిల్లా కలెక్టర్ కార్యాలయం పరిపాలన అధికారి యస్ కే.అబ్దుల్ రహెమాన్, డీఆర్డీఓ కార్యాలయ సూపరింటెండెంట్ రఘుపతి, సతీష్‌లకు మరణించిన గాయాల పాలైన కూలీలకు నష్టపరిహారం చెల్లించాలని డీబీఎఫ్ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ ఉపాధిహమి చట్టం ప్రకారం మరణించిన వారికి రూ.2 లక్షలు, గాయాలపాలైన వారికి రూ.లక్ష ఆర్థిక సహాయాన్ని తక్షణమే అందించాలని డిమాండ్ చేశారు. మరణించిన సరోజ, మమత, పూర్తిగా



ఒక కాలు ను కోల్పోయిన స్వరూప కుటుంబాలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని. రెండు ఎకరాల భూపంపిణీ, అన్నపూర్ణ రేషన్ కార్డులను జారి చేయాలన్నారు. కూలీలు మరణించిన సంఘటన పై విచారణ చేయాలని డిమాండ్ చేశారు. మూడు కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. మృతుల కూలీ కుటుంబాలను మంత్రులు కలెక్టర్ లు పరామర్శించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు భీమ్ శేఖర్ పాల్గొన్నారు.

పలు మండలాల్లో 'లక్ష డప్పులు వేల గొంతులు' వాల్ పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-మద్దూరు

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో హైదరాబాదులో నిర్వహిస్తున్న లక్ష డబ్బులు వేల గొంతుల మాదిగల భారీ ఆత్మీయ గౌరవ డప్పు ప్రదర్శన వాల్ పోస్టర్‌ను మద్దూరు మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు మాదాసు యాదగిరి సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ ప్రదర్శనకు కులాలకు అతీతంగా అందరూ హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మద్దూరు మండల ఇంచార్జి దర్శనం వెంకటయ్య, ఎర్ర మల్లేశం, పాకాల మల్లయ్య, బొడికె ఎల్ల స్వామి, పుల్ల నర్సింగరావు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నంగునూరు

ఎస్సీ వర్గీకరణ అమలు కోరుతూ జరిగే పోరాటంలో భాగంగా ఫిబ్రవరి 7న జరిగే లక్షల డప్పులు వేల గొంతులు చలో హైదరాబాద్ కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్లలను మండల కేంద్రమైన నంగునూరులో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎంఎస్పీ మండల అధ్యక్షుడు దేవులపల్లి బాలరాజు మాదిగ మాట్లాడుతూ హైదరాబాదులో జరిగే మన జాతి సాంస్కృతిక మహా ప్రదర్శన ప్రపంచంలోనే కనీ విని మహా ప్రదర్శన జరుగుతుందన్నారు. ప్రతి ఒక్క మాదిగ జాతి బిడ్డలు తప్పకుండా హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కులం పెద్ద మనిషి పెర్మని యాదయ్య, ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పాపిగారి నరేశ్, సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ-జగదేవపూర్

కోట్లాది మంది ప్రజల ఆకాంక్ష అయిన ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణ అమలు కోసం ఫిబ్రవరి 07న పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో నిర్వహించ తలపెట్టిన వేల గొంతులు లక్షల డప్పులు కార్యక్రమం గోడపత్రికను సోమవారం





జగదేవపూర్ మండల కేంద్రంలో గల స్థానిక అంబెద్కర్ చౌరస్తాలో ఎమ్మార్పీఎస్ ,ఎమ్‌జెఫ్, ఎమ్ఈఎఫ్ సంఘాల ఆధ్వర్యంలో విడుదల చేశారు. మాదిగల సాంస్కృతిక మహా ప్రదర్శన కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాల మాదిగలు మరియు మాదిగ ఉప కులాలు వివిధ మద్దతు తెలిపే సంఘాల నాయకులు అధిక సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమంలో విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎమ్ఈఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేబర్తి యాదగిరి, కోఆర్డినేటర్ నాగభూషణం, మంజుల, ఎమ్‌జేఎఫ్ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు రామస్వామి, ఉపాధ్యక్షులు శివదాస్, జగదేవపూర్ మండల అధ్యక్షులు రాజు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-సిద్దిపేట

7న హైదరాబాదులో నిర్వహించే లక్షల డప్పుల వేల గొంతులు వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించినట్లు ఎంఎస్పీ జిల్లా అధికార ప్రతినిధి చుంచు రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు లింగంపల్లి శ్రీనివాస్, సీనియర్ నాయకులు గుగ్రాల శ్రీనివాస్, బయ్యారం ఇస్తారి, పెద్ద మాతర్ బాబు, సామ్రాట్ ప్రకాష్, జువ్వన కనకరాజు,





ముక్క పల్లి రాజు, అశోక్, కనకయ్య, రాములు, బాబు తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ-చేర్యాల

మంద కృష్ణ మాదిగ ఈ నెల 7న చేపట్టనున్న లక్ష డప్పులు, వెయ్యి గొంతులు సాంస్కృతిక మహా ప్రదర్శనను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ చేర్యాల మండలం ముస్త్యాల గ్రామ అధ్యక్షుడు పెద్దింటి మహేందర్ పిలుపునిచ్చారు. ముస్త్యాల గ్రామంలో సోమవారం మహా ప్రదర్శనకు సంబంధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదిగ, మాదిగ ఉపకులాల ప్రజాస్వామిక వాదులు మనిషికో డప్పు, ఊరికో బస్సు. సద్ది కట్టుకొని పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధికార ప్రతినిధి సొంటె విక్రమ్ ,గూడెపు హరి, ప్రధాన కార్యదర్శి కుంటి ఉదయ్ కుమార్, గూడెపు రాజ్ కుమార్, కొమ్ము వెంకటేష్, గూడెపు శివ కుమార్, కొమ్ము శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఘనంగా వసంత పంచమి వేడుకలు



నవతెలంగాణ-వర్గల్

ప్రముఖ పుణ్యక్షేత్రమైన వర్గల్ శ్రీ విద్య సరస్వతి ఆలయంలో వసంత పంచమి సందర్భంగా అమ్మవారికి విశేష పూజలను నిర్వహించినట్లు ఆలయ వ్యవస్థాపకులు యాయవరం చంద్రశేఖర శర్మ సిద్ధాంతి తెలిపారు. వసంత పంచమి సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక అలంకరణ, శ్రీ చక్ర పూజ, ఉదయం పల్లకి సేవ, వివిధ రకాలైన తీపి పదార్థ నైవేద్యాలను అమ్మవారికి సమర్పించారు. వసంత పంచమి సందర్భంగా అమ్మవారి ఆలయంలోని అక్షరాభ్యాసా మండంలో చిన్నారులకు అర్చకులు అక్షరాభ్యాసం చేయించారు. అక్షరాభ్యాసం కోసం సుదూర ప్రాంతాల నుండి వచ్చిన తల్లిదండ్రులు, కుటుంబసమేతగా అమ్మవాని దర్శించుకున్నారు. వసంత పంచమి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అమ్మవారి ఆలయాన్ని సందర్శించారు. వారికి ఆలయ అర్చకులు శ్వేత వస్త్రం అందజేసి స్వాగతం పలికి అర్చన అనంతరం వారికి అమ్మవారి ప్రసాదాన్ని అందజేశారు. వారితో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు ఉన్నారు. వసంత పంచమి సందర్భంగా అమ్మవారిని దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేసినట్లు ఆలయ అర్చకులు తెలిపారు.

నవతెలంగాణ-చేర్యాల

వసంత పంచమి సందర్భంగా సోమవారం చేర్యాల మండలం అర్జునపట్ల గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవతరగతి విద్యార్థులచే అమ్మవారికి అభిషేకం, అర్చన, హారతి, విద్యా పుస్తకాలకు పూజ ఆరగింపు అర్చక ఆచార్య అధ్యాపకులు ఎంఆర్ మూర్తి చేయించారు. చిన్న పిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు. అక్షర రూపిణీ అమ్మ సరస్వతి నిలయం లో అమ్మవారి విగ్రహం ఉండడం విద్యార్థుల అదృష్టమని ఉపాధ్యాయులు మూర్తి అన్నారు. పదవ తరగతిలో మంచి ఫలితాలు సాధించి పాఠశాల, గ్రామానికి, తల్లిదండ్రులు,గురువులకు మంచిపేరు తేవాలని మూర్తి





విద్యార్థులను ఆశీర్వదించారు. పూజలో ఉపాధ్యాయులతో పాటు విష్ణు, సంధ్య, వైష్ణవి, నందు,చరణ్, చందు, జశ్వంత్, హర్షవర్ధన్ పాల్గొన్నారు.

నవతెలంగాణ-సిద్దిపేట

తులిప్స్ పాఠశాలలో వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు స్కూల్ కరస్పాండెంట్ నాగలత కోటేశ్వర్ తెలిపారు. సోమవారం ఆమె మాట్లాడుతూ 41 మంది పిల్లలకు అక్షరాభ్యాసం నిర్వహించినట్లు తెలిపారు. చిన్నారులకు పలుకలు, బలపాలు, పెన్నులు పుస్తకాలు ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటేశం, ప్రశంస, పావని, పవిత్ర, తార, నాగరాణి, శ్రావణి, సుష్మిత, భవాని, పాల్గొన్నారు.

నవతెలంగాణ-సిద్దిపేట

42 వార్డు పరిధిలో ఉన్న 2, 4వ అంగన్వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో వసంత పంచమి సందర్భంగా చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 42 వార్డు కౌన్సిలర్ కాటం శోభా రఘు రామ్, ఐసీడీఎస్ ఆఫీసర్ శారద, సూపర్వైజర్ స్వప్న, అంగన్వాడీ టీచర్ పుష్ప, కళ్యాణి, పాల్గొన్నారు.





నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
మంగళవారం | 04 ఫిబ్రవరి 2025 | www.navatelangana.com

ప్రారంభ దశలో గుర్తిస్తేనే క్యాన్సర్‌ను జయించవచ్చు

-మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి
-లీగల్ సర్వీసెస్ అథారిటీ డిస్టిక్ సెక్రటరీ ఎస్.స్వాతి రెడ్డి



నవతెలంగాణ-సిద్దిపేటరూరల్

ప్రారంభ దశలో గుర్తిస్తేనే క్యాన్సర్‌ను జయించవచ్చని డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ ఎస్.స్వాతి రెడ్డి అన్నారు. మంగళవారం సిద్దిపేట రూరల్ మండలం రాఘవాపూర్ గ్రామంలో లీగల్ అవేర్నెస్,హెల్త్ క్యాంపును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా చావుకు కారకాల్లో క్యాన్సర్ 2వ స్థానంలో ఉందని, క్యాన్సర్ వచ్చినప్పుడు మనిషి మానసికంగా, ధృఢంగా ఉన్నప్పుడే ఆ వ్యాధిని జయించవచ్చని తెలిపారు. మహిళలు ఎక్కువ జాగ్రత్తగా ఉండాలని, ఏ చిన్న నొప్పిని నిర్లక్ష్యం చేయవద్దని తెలిపారు. గుట్కా, సిగరెట్లు, తంబాకు వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమములో ప్రోగ్రాం ఆఫీసర్ నారాయణ, డిప్యూటీ డిఎహెచ్ఓ రేవతి, సీఐ శ్రీనివాస్, ఎస్సై అపూర్వ రెడ్డి, మండల వైద్యాధికారి బాపు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌ని సన్మానించిన బేగంపేట గ్రామస్తులు



నవతెలంగాణ-మిరుదొడ్డి

అక్బర్‌పేట భూంపల్లి మండల కేంద్రంలోని నూతన తహసీల్దార్ మల్లికార్జున్ రెడ్డిని మండల పరిధిలోని బేగంపేట గ్రామస్తులు సోమవారం శాలువాతో సన్మానించారు. అనంతరం గ్రామంలో ఉన్న రెవెన్యూ సమస్యలపై తహసీల్దార్‌కి వివరించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ.. గ్రామాల్లో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. సన్మానించిన వారిలో కడవెరుగు రమేష్, జగన్, రవీందర్, బిక్షపతి గౌడ్, బాపు రావు, తదితరులు పాల్గొన్నారు.

వివాహానికి రావాలని స్పీకర్‌కు ఆహ్వానం



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల మండలం వీరన్నపేట గ్రామానికి చెందిన టీపీసీసీ అధికార ప్రతినిధి, ఐఎన్‌టీయుసీ రాష్ట్ర ఉపా ధ్యక్షులు మొగుళ్ల రాజిరెడ్డి సోమవారం స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను హైదరా బాద్‌లోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి ఫిబ్రవరి 14న జరగనున్న తన కూతురి వివాహ వేడుకకు రావాల్సిందిగా ఆహ్వాన పత్రికను అందజేశారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల పట్టణ కేంద్రానికి చెందిన కందూరి యాదమ్మకు జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి సహకారంతో మంజూరు అయిన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు రూ.19 వేల 500 లను బీఆర్ఎస్ యూత్ నాలుగు మండలాల ఇంచార్జి శివగారి అంజయ్య సోమవారం యాదమ్మ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ పట్టణ అధ్యక్షులు యాట బిక్షపతి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు దేవర చంద్రారెడ్డి, బియ్య శ్రీనివాస్, పాక వెంకటయ్య, పాక చెన్నయ్య,.కందూరి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దారును కలసిన మాజీ సర్పంచ్

నవతెలంగాణ-మర్కుక్



మర్కుక్ మండల నూతన తహసీల్దారు ప్రవీణ్ రెడ్డి ఇటీవల భాద్యతలు స్వీకరించారు. సోమవారం నర్సన్నపేట మాజీ సర్పంచ్ కానుగంటి మాదవి రాజిరెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం తహసీల్దారుకు శుభాకాంక్షలు తెలియజేసి శాలువతో సన్మానించారు. ఆయన కలసిన వారిలో రెడ్డి సంఘం అధ్యక్షులు రాజన్నగారి సుధాకర్ రెడ్డి, తదితరులున్నారు.

మండలంలో అన్ని స్థానాలు కాంగ్రెస్ కైవసమే

నవతెలంగాణ-గజ్వేల్



స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా గజ్వేల్ మండలంలో కాంగ్రెస్ ఎంపీటీసీ, సర్పంచుల అన్ని స్థానాలను గెలుచుకుంటుందని కాంగ్రెస్ గజ్వేల్ మండల నాయకులు గజ్వేల్ మహేష్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి నాయకత్వంలో మండలంలోని 25 గ్రామపంచాయతీలు, 11 ఎంపీటీసీలు కైవాసం చేసుకుంటామన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధనకు కార్యకర్తల అందరం కృషి చేస్తామని ఆయన చెప్పారు.

నీళ్లలో ప్రయాణం చేస్తున్న కారు

నవతెలంగాణ-తొగుట



రోడ్లపై ప్రయాణిస్తున్న కార్లను అందరం చూస్తుంటాం కానీ కాలువ నీటిలో కారు ప్రయాణం చేస్తున్నట్లు ఉంది ఇక్కడ ఉన్న సన్నివేశం. విషయానికి వస్తే మండలంలోని తుక్కాపూర్ నుండి ఘనపూర్ వెళ్ళే రోడ్డు, సిద్దిపేట రింగురోడ్డు ఈ మధ్య కాలంలో నిర్మాణం చేశారు. మల్లన్న సాగర్ ప్రాజెక్టు నుంచి దుబ్బాక కాలువలోకి జిల్లా ఇంచార్జీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే కొద్ది రోజుల క్రితం నీరు విడుదల చేసిన విషయం తెలిసిందే. ఆ నీరు ఎల్లారెడ్డి పేట చెరువు నిండి అలుగు పారుతూ కాన్గల్ గ్రామానికి చెందిన కుంట, అక్కడి నుంచి గ్రామం సమీపంలో ఉన్న పెద్ద చెరువు నిండి కుడవెల్లి వాగులో వెళ్లుతుంది. తుక్కాపూర్ నుండి ఘనపూర్ వెళ్ళే రోడ్డు పక్కన కాలువలో ఆదివారం రాత్రి కారు జారి పడింది. సోమవారం ఆ రోడ్డు పై వెల్తున్నా ప్రయాణికులు, రైతులు చూసి రోడ్డు పై ప్రయాణం చేసే కారు కాలువ నీటిలో ప్రయాణం చేస్తుంది అన్నట్లు ఆచర్యం వ్యక్తం చేశారు.

బోర్ బండి, కారు ఢీ

-నలుగురికి తీవ్రగాయాలు

నవతెలంగాణ-కొండపాక

బోరు వేసే వాహనము కారును ఢీ కొట్టుకోవడంతో నలుగురికి తీవ్ర గాయాలైన సంఘటన కొండపాక మండలం వెలికట్ట శివారులో సోమవారం జరిగింది. వివరాల్లోకి వెళితే మిరుదొడ్డి మండలం వీరారెడ్డి పల్లి గ్రామానికి చెందిన లింగాల వెంకటరెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి చేర్యాల మండలం తాడూరుకు శుభకార్యానికి కారులో బయలుదేరారు. వెలికట్ట క్రాస్ రోడ్డు దాటి తాడూరు వైపు వెళ్తున్న క్రమంలో చేర్యాల వైపు నుంచి అంకిరెడ్డిపల్లి వైపుకు వెళ్లేందుకు బోర్ వేసే వాహనము మలుపు తీసుకుంటున్న క్రమంలో రెండు వాహనాలు ఢీకొట్టుకున్నాయి. దాంతో కారులో ప్రయాణం చేస్తున్న వెంకట్ రెడ్డి ఆయన భార్య పద్మ బావమరిది తదిపత్రి రెడ్డి అత్త రాజవ్వలకు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం తెలుసుకున్నాం 108 అంబులెన్స్ సంఘటన స్థలానికి చేరుకొని గాయాలకు గురైన వారిని సిద్దిపేట ఆసుపత్రికి తరలించారు. కారు బోలున్స్ ఓపెన్ కావడంతో పెద్ద ప్రమాదం తప్పింది. రోడ్డుకు అడ్డంగా ఉన్న వాహనాలను బ్లూకోట్ పోలీసులు స్థానికుల సహాయంతో పక్కకు తీసి ట్రాఫిక్ క్లియర్ చేశారు.

ప్రజలందరికీ సంక్షేమ పథకాలను అందించండి

నవతెలంగాణ-గజ్వేల్



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో ఉన్న ప్రజలందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందించాలని బీఆర్ఎస్ గజ్వేల్ నాయకులు మద్ది నరేందర్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఒకటి రెండు వార్డులకే పరిమితమైనట్లు అన్నారు. మున్సిపల్ పరిధిలోని 20 వార్డులు ఉన్నాయని అన్ని వార్డుల్లో నివసిస్తున్న పేదలందరికీ ఇండ్లు లేనివారికి ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డు లేని వారికి రేషన్ కార్డులు, రైతు భరోసా, యువత భరోసా అమలు చేయాలని డిమాండ్ చేశారు. గతంలో మాజీ మంత్రి హరీష్ రావు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పై ప్రత్యేక దృష్టి పెట్టి అభివృద్ధి చేయడం జరిగిందన్నారు.

కేంద్ర బడ్జెట్ పేదలకు వ్యతిరేకం



- సీఐటీయూ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య

నవతెలంగాణ-గజ్వేల్

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం సంపన్న వర్గాలకు అనుకూలంగా పేదలకు కార్మికులకు రైతులకు వ్యతిరేకమైన బడ్జెట్ పెట్టడం జరిగిందని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య అన్నారు. సోమవారం గజ్వేల్ ఇండస్ట్రియల్ కమిటీ ఆధ్వర్యంలో గజ్వేల్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ప్లే కార్డులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ సంపన్న వర్గాలకు 3శాతం పన్ను రాయితీలు గతంతో పోలిస్తే మూడు శాతం తగ్గించడం జరిగిందని దీంతో ప్రత్యక్ష పన్నులు పెరిగి పేద మధ్యతరగతి ప్రజలపై భారం పడుతుందన్నారు. రూ.50 లక్షల కోట్ల బడ్జెట్లో కార్మికులకు ఎలాంటి సంక్షేమ పథకాలకు నిధులు కేటాయింపులు చేయలేదన్నారు. ప్రభుత్వ ఆధీనంలో ఉన్న ఎల్ఐసి రంగాన్ని 100 శాతం విదేశీ పెట్టుబడులకు, ప్రయివేటీకరణకు అనుమతులు ఇచ్చిందన్నారు. రైతులకు మద్దతు ధర, ధరల స్థిరీకరణకు మారిటోరియం ప్రకటించలేదని, ఉపాధి హామీ కార్మికులకు నిధులను తగ్గించారన్నారు. రైతులు, కార్మికులు వ్యవసాయ కార్మికులకు నష్టం చేసే విధంగా ప్రకటించిన బడ్జెట్ను వ్యతిరేకించాలని నిరసనగలం ఇవ్వాలని ప్రభుత్వ చర్యలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బండ్ల స్వామి, జిల్లా నాయకులు వేణుగోపాల్, చంద్రశేఖర్ రెడ్డి నరసింహులు, శ్రీనివాస్, యాదగిరి, నరసింహారెడ్డి మహేందర్ రెడ్డి, పాల్గొన్నారు.



ఉద్యాన అభివృద్ధి కొరకు దృష్టికోణంపై నిపుణుల బృందం సమావేశం

నవతెలంగాణ -ములుగు



సమర్ధవంతమైన నాయకత్వంలో తెలంగాణలో ఉద్యాన సుస్థిర అభివృద్ధి, ఉద్యాన విశ్వవిద్యాలయనికి భవిష్యత్ రోడ్ మ్యాప్ కోసం సమగ్ర నివేదిక, విజన్ డాక్యుమెంట్ ను రూపొందించాలని ఉపకులపతి డా, దండా రాజిరెడ్డి అన్నారు.శ్రీ కొండ లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం ములుగు పరిపాలన కార్యాలయములో సోమవారం ఉద్యాన అభివృద్ధి కొరకు దృష్టికోణంపై నిపుణుల బృంద సమావేశాన్ని నిర్వహించారు. తెలంగాణ హార్టికల్చర్ దృక్కోణ ప్రణాళిక. పవర్ పాయింట్ ప్రదర్శన పై సమావేశం లో ఉద్యాన, వ్యవసాయ రంగాలకు చెందిన రిటైర్డ్ ప్రొఫెసర్లు 16 మంది నిపుణులు చర్చించారు. ఉద్యాన రంగంలో సవాళ్లు, అవకాశాలను పరిష్కరించడానికి పరిశోధన, విద్య, విస్తరణ సేవలను పెంపొందించడం పై చర్చించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, వినూత్న వ్యవసాయ పద్ధతుల పై నిపుణులు తమ అభిప్రాయాలను పంచుకున్నారు. రాష్ట్రంలో ఉద్యాన పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడానికి విలువ జోడింపు, మార్కెట్ లింకేజీలు, విధాన నిర్ణయాలు, భవిష్యత్ కార్యక్రమాలకు మార్గనిర్దేశం చేయడానికి సమగ్ర నివేదిక రూపొందించనున్న కీలక సిఫార్సులపై ఏకాభిప్రాయంతో నిపుణుల బృందం తీర్మానించడం జరిగినది.ఈ కార్యక్రమములో ఉద్యాన విశ్వవిద్యాలయం యొక్క విశిష్ట నిపుణులు, మాజీ ఉపకులపతులు మరియు మాజీ విశ్వవిద్యాలయ అధికారులు, సాంకేతిక సలహాదారులు,వివిధ కళాశాలల అసోసియేట్ డీన్లు, జోనల్ హెడ్లు, రీసెర్చ్ స్టేషన్ల అధిపతులు, పాలిటెక్నిక్ కళాశాలల వైస్ ప్రిన్సిపాళ్లు, ప్రోగ్రాం కోఆర్డినేటర్ పాల్గొన్నారు.

కమ్యూనిటీ భవనం కొరకు స్థలాన్ని కేటాయించాలి

- తహసీల్దార్‌కు వికలాంగుల వేదిక సంఘం వినతి

నవతెలంగాణ-చేర్యాల



చేర్యాల, కొమురవెల్లి, మద్దూరు, దూలిమిట్ట ఈ నాలుగు మండలాలకు సంబంధించి చేర్యాలలో వికలాంగులకు కమ్యూనిటీ భవనం కోసం స్థలాన్ని కేటాయించాలని తెలంగాణ వికలాంగుల వేదిక సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు అరగొండ మల్లేశం, ప్రధాన కార్యదర్శి తుమ్మలపల్లి అనిల్ ప్రభుత్వాన్ని కోరారు. స్థలాన్ని కేటాయించాలని కోరుతూ సోమవారం వికలాంగుల వేదిక సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సమీర్ హమ్మద్ ఖాన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ వికలాంగుల వేదిక సంఘం నాలుగు మండలాల సభ్యులు ప్రతినెల చేర్యాల్లో సమావేశాన్ని చేసుకుంటామని అందుకు ఒక భవనం అంటూ లేక ఎక్కడో ఒకచోట ఖాళీ స్థలాన్ని వెతుకొని సమావేశాన్ని జరుపుకొంటున్నామని తెలిపారు. సౌకర్యాలు ఎక్కడా లేక ముఖ్యంగా కమ్యూనిటీ భవనం లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామన్నారు. చేర్యాలలో ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాలని కోరారు. అనంతరం మున్సిపల్ కార్యాల యంలో కమిషనర్ ఎస్.నాగేందర్ కు వినతిపత్రం అందజే శారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల వేదిక కొమురవెల్లి అధ్యక్షుడు సనాది యాదయ్య,తాండ్ర సత్తయ్య, అందె సాగర్,ఎం. మల్లేశం,టీవీవి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

గ్రామాల్లో మద్యం బెల్ట్ షాపులను తొలగించాలి

- సీపీఐ(ఎం) మద్దూరు మండల కార్యదర్శి ఎండి షఫీ మహమ్మద్

నవతెలంగాణ-మద్దూరు



మద్దూరు మండలంలోని అన్ని గ్రామాల్లో విచ్చలవిడిగా వాడవాడల బెల్ట్ షాపులు వెలిశాయని ప్రభుత్వం వెంటనే బెల్టు షాపులను గ్రామాల్లో నుంచి తొలగించాలని సీపీఐ(ఎం) మద్దూరు మండల కార్యదర్శి ఎండి షఫీ మహమ్మద్ డిమాండ్ చేశారు. మద్దూరు మండల కేంద్రంలో సోమవారం సీపీఐ(ఎం) ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో ఒక్కో గ్రామంలో పదికి పైగా బెల్ట్ షాపులు నిబంధనలకు విరుద్ధంగా సమయపాలన లేకుండా మద్యాన్ని అమ్ముతూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతు,ఎప్పుడు పడితే అప్పుడు మద్యం విక్రయిస్తున్నారని ఆరోపించారు. పేద ప్రజలు అధికంగా సేవించి మద్యానికి బానిసలుగా మారి ఆర్థికంగా కుటుంబాలు నష్టపోతు న్నాయని ,కుటుంబాలు రోడ్డున పడుతు న్నాయని తెలిపారు. ఇదంతా జరుగుతున్న ఎక్సైజ్ శాఖ అధికారులు చూసి చూడనట్టు వదిలేస్తున్నారని, పోలీసులు అయితే మొత్తానికే వారికి సంబంధం లేనట్టు వ్యవహరిస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా గ్రామాల్లో బెల్ట్ షాపులను తొలగించాలని లేనిపక్షంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో అన్ని గ్రామాల్లో మహిళలను ఏకం చేసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు నారదాసు కనకయ్య, జక్కుల ఎల్లయ్య, ,సాంసన్ తదితరులు పాల్గొన్నారు.

గోవర్ధనగిరి బాధితురాలికి స్పెషల్ ట్రీట్మెంట్

- కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఐలయ్య

నవతెలంగాణ-అక్కన్నపేట



అక్కన్నపేట మండలం గోవర్ధనగిరి గ్రామంలో ఇటీవల ఉపాధి హామీ పనుల్లో తీవ్రంగా గాయపడిన ఇంద్రాల స్వరూపాకు స్పెషల్ ట్రీట్మెంట్ అందుతుందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జంగపల్లి ఐలయ్య అన్నారు. వైద్య ఖర్చులకోసం రూ.5వేలు ఇప్పటికే అందించామని తెలియజేశారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కొంతమంది వ్యక్తులు శవాళపై రాజకీయాలు చేస్తున్నారని, ఆమెకు ట్రీట్మెంట్ అందడం లేదని మాట్లాడడం సిగ్గుచేటన్నారు. బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాలతో ఎంజీఎంలో స్వరూపాకు ప్రత్యేక వైద్యం అందుతుందని తెలియజేశారు. ఇప్పటికే ఆమె కాస్త కోలుకుందని, కొంతమంది బీఆర్ఎస్ నాయకులు కావాలని బురదజల్లే మాటలు మాట్లాడుతున్నారని అన్నారు. ఇలాంటి నీచ రాజకీయాలు చేయడం మానుకొని బాధితురాలికి సహాయం చేయాలని తెలిపారు. ఆమె ఆరోగ్య పరిస్థితిపై మంత్రి పొన్నం ప్రభాకర్ ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నారని, త్వరలోనే స్వరూప కోలుకొని ఇంటికి వస్తుందని తెలియజేశారు. పేద కుటుంబానికి చెందిన ఇంద్రాల స్వరూపా కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

నంగునూరు మండల కేంద్రంలో కేసీఆర్ క్రికెట్ ట్రోఫీ

- ఎలాంటి ఎంట్రీ ఫీజు లేదు

నవతెలంగాణ-నంగునూరు

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ జన్మదిన సందర్భంగా మాజీ మంత్రి హరీశ్‌రావు సూచన మేరకు నంగునూరు మండల కేంద్రంలో కేసీఆర్ క్రికెట్ టవర్నమేంట్‌ను బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తామని బీఆర్ఎస్ నాయకులు వెల్లడించారు. విలేకరులతో వారు మాట్లాడుతూ నేటి నుంచి 5 వరకు నంగునూరు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద గ్రామ శాఖ అధ్యక్షులు ఉల్లి చిన్న మల్లయ్య ఇంటి వద్ద క్రికెట్ ఎంట్రీ టీంలు లిస్ట్ తీసుకోబడుతుందన్నారు. క్రికెట్ టోర్నమెంట్ లో గెలుపొందిన వారికి మొదటి బహుమతి రూ.లక్ష , రెండవ బహుమతి రూ.50వేలుగా నిర్ణయించబడిందని అన్నారు. ఈ టోర్నమెంటుకు నంగునూరు మండల పరిధిలో ఉన్నటువంటి క్రీడాకారులు మాత్రమే అర్హులని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ఆనగోని లింగం గౌడ్, మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, రాష్ట్ర ఆయిల్ పామ్ మాజీ ఉపాధ్యక్షులు ఎడ్ల సోమిరెడ్డి, సొసైటి చైర్మెన్లు కోల రమేశ్ గౌడ్, ఎల్లంకి మహిపాల్ రెడ్డి, జడ్పీ మాజీ వైస్ చైర్మెన్ రాగుల సారయ్య, మండల ఇంచార్జి గుండు భూపేష్‌లు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, తదితరులు హాజరైనారు.



పలు మండలాల్లో బీఆర్ఎస్ జెండా పండుగ వేడుకలు



నవతెలంగాణ-నంగునూరు

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ కార్యకర్తలను గెలుపించుకోవడానికి ప్రతి ఒక్కరూ కృషి చేసి, పార్టీకి పూర్వవైభవం తెచ్చేందుకు అహర్నిశలు పాటు పడాలని బీఆర్ఎస్ మండల ఇంచార్జీ భూపేష్, మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ ఎడ్ల సోమిరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు ఆనగోని లింగం గౌడ్ పిలుపునిచ్చారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు పిలుపు మేరకు సోమవారం నంగునూరు మండలంలోని అక్కెనపల్లి గ్రామంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు వెంకటేశ్ గౌడ్, గట్లమల్యాల గ్రామంలో గ్రామ శాఖ అధ్యక్షుడు ఎర్ర బాబు, సంతోష్ నగర్ గ్రామంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు లింగం గౌడ్ లు బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన చర్చా గోష్టి సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ఒక్క హామీని కూడా అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని పలువురు గ్రామస్తులు మండల పార్టీ నాయకుల వద్ద మొర పెట్టుకున్నారు. అధికారంలోకి వస్తే గత పథకాలను రెట్టింపు చేసి ఇస్తామని చెప్పిన అబద్ధపు హామీలను నమ్మి పూర్తిగా మోసపోయామని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షుడు మేరుగు మహేశ్, సొసైటి చైర్మెన్లు కోల రమేశ్ గౌడ్, ఎల్లంకి మహిపాల్ రెడ్డి, కిష్టారెడ్డి, నాగేందర్ పాల్గొన్నారు.



నవతెలంగాణ-సిద్దిపేటరూరల్

హామీలు అమలు చేయని కాంగ్రెస్ ప్రభుత్వం పాలన అని మాజీ మున్సిపల్ చైర్మెన్ రాజనర్స్ అన్నారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ఎల్లయ్య ఆధ్వర్యంలో సోమవారం నారాయణరావు పేట మండల పరిధిలోని జక్కాపూర్ గ్రామంలో బీఆర్ఎస్ జెండా పండుగ నిర్వహించారు. ముందుగా పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ఏ ఒక్క హామీ కూడా ప్రజలకు న్యాయం జరగలేదని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు తిరగబడుతున్నారని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులు ప్రజలు సంతోషంగా ఉన్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బాలకృష్ణ, మాజీ సర్పంచ్ పరశురాములు, సీనియర్ నాయకులు ఎల్లారెడ్డి, మహిళా నాయకులు పద్మ నాయకులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి పేద ప్రజలకు వరం

నవతెలంగాణ-రాయపోల్

నిరుపేదల పాలిట వరంగా సీఎం సహాయ నిధి పథకం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని బీజేపీ మండల అధ్యక్షులు మంకిడి స్వామి అన్నారు. సోమవారం రాయపోల్ మండలం పలు గ్రామాల లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయపోల్ కొంగరి కనకయ్య రూ.21 వేలు, యెల్కల్ కృష్ణ గౌడ్ రూ.5500, ముంగిస్ పల్లి పి.స్వర్ణ రూ.24 వేలు, సత్తమ్మ రూ.33, లింగారెడ్డి పల్లి జీ.రమేష్ రూ.37,500 వేల సీఎం సహాయనిధి చెక్కులు అందజేశమన్నారు. నియోజకవర్గంలో ఎవరైనా సరే అనారోగ్యానికి గురైనప్పుడు సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకొని లబ్ధి పొందాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎల్కల్ బూత్ అధ్యక్షులు సింగరాతి స్వామి, తొర్రి వెంకటేష్, బల్కం కుమార్, ప్రశాంత్, ప్రవీణ్, బాలమల్లు తదితరులు పాల్గొన్నారు.



గజ్వేల్ మున్సిపల్‌పై కాంగ్రెస్ జెండా ఖాయం

- డీసీసీ అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పై కాంగ్రెస్ జెండాను ఎగరవేస్తామని డీసీసీ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి సోమవారం మాజీ సర్పంచ్ గుంటుకరాములు చిన్న కుమారుడు గుంటుకు మహేష్ తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 20 వార్డులను కైవాసం చేసుకున్నందుకు పార్టీ కార్యక్రమాలను ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల వద్దకు తీసుకుపోతామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకుందేల కృషి చేస్తున్నామన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో అన్ని మండలాల్లో కాంగ్రెస్ తన సత్తా చాటుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఎంపీపీ, జెడ్పిటిసి, తూప్రాన్, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ లో కాంగ్రెస్ తన ఆధిపత్యాన్ని చాటుకుంటామన్నారు. ఈ విలేకరుల సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మెన్ సర్దార్ ఖాన్, మున్సిపల్ మాజీ చైర్మెన్ గాడి పల్లి భాస్కర్, నాయకులు రంగారెడ్డి, మాజీ కౌన్సిల్ సభ్యులు సహిన సమీర్, తదితరులు పాల్గొన్నారు

కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాల ప్రజలకు లబ్ధి

నవతెలంగాణ-ములుగు

కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాల ప్రజలు లబ్ధి పొందుతారని డీసీసీ అధ్యక్షులు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి అన్నారు. ములుగుకు చెందిన కుతాడి కనకయ్య, శ్రీనివాస్ ల తల్లి ఇటీవల మరణించడంతో ఆయన వారి కుటుంబ సభ్యులను ఆదివారం రాత్రి పరామర్శించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్‌కు చెందిన పలువురు యువకులు నర్సారెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. కార్యకర్తలందరూ పార్టీ అభివృద్ధి కోసం కలసికట్టుగా కృషి చేయాలని, పథకాలను అర్హులకు అందేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు రమేష్ రెడ్డి, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు నర్సింహారెడ్డి, గణేష్, కిష్టారెడ్డి, ప్రభాకర్ గుప్తా, తదితరులున్నారు.



సాయి స్ఫూర్తితో సేవ తత్పరతను అలవర్చుకోవాలి

- ప్రముఖ సినీ నటుడు సుమన్



నవతెలంగాణ-కొండపాక



సత్య సాయి సేవా సంస్థలు అందిస్తున్న సేవలు మహోన్నతమైనవని అవి అందిస్తున్న స్ఫూర్తితో సేవ తత్పరతను ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలని ప్రముఖ సినీ నటుడు సుమన్ ఉన్నారు. సిద్దిపేట జిల్లా కొండపాక ఆనంద నిలయం శివారులో ఏర్పాటైన సత్యసాయి సంజీవని సెంటర్ ఫర్ హర్ట్ కేర్ రీసెర్చ్ సెంటర్‌ను సినీ నటుడు సుమన్ సోమవారం సందర్శించాడు. ఆసుపత్రిలో ఆపరేషన్ల తీరును ఆపరేషన్ చేసుకున్న పసి హృదయాలను పలకరించాడు. అనంతరం ఆపరేషన్లు చేసిన నలుగురు చిన్నారులకు మెమొంటోలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొండపాక శివారులో ఏర్పాటైన ఆసుపత్రి చిన్న పిల్లల జీవితాలకు సంజీవనిగా నిలిచిందని ఇది దినదినం అభివృద్ధి చెంది ప్రపంచ స్థాయిలో ఆదర్శంగా నిలుస్తుందన్నారు. చిన్నపిల్లల గుండె ఆపరేషన్లు చేయడం అంటే ఎంతో కష్టతరమైనదని అలాంటి సర్జరీలను వైద్యులు విజయవంతంగా నిర్వర్తిస్తూ అనంతరం వారికి సేవలందిస్తూ భవిష్యత్ తరాలను అందిస్తున్న వైద్యులను అభినందించారు. సుమారు 34 వేల గుండె ఆపరేషన్ చేయడం గొప్ప విషయం అన్నారు. కార్పొరేట్ కు దీటుగా ఉన్న ఆసుపత్రి నిర్వహణకు మనమంతా అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. ఆస్పత్రిలో కార్పొరేట్ లెవల్లో ఉచితంగా సేవలు అందించడం దేశంలో ఎక్కడా లేదన్నారు.

విద్య వైద్యం ఆరోగ్య రంగాలపై సేవలు

విశ్రాంత ఐఏఎస్ అధికారి చక్రపాణి మాట్లాడుతూ సత్యసాయి సేవలు దేశ విదేశాల్లో అందిస్తున్నాయని విద్యా వైద్యం నీరు ఆరోగ్యం లాంటివి ప్రజలకు అందిస్తూ ముందుకు సాగుతున్నాయన్నారు. ఏ ప్రభుత్వాలు చేయని కృషిని సత్యసాయి సేవా సంస్థలు అందిస్తున్నాయన్నారు. 24 ఏండ్ల క్రితం తాను అధికారిగా ఉన్నప్పుడు కెపి కెనాల్ కోసం సత్య సాయి బాబాను కోరగా 175 కోట్లు కెనాల్ నిర్మాణం కోసం సహకారామదించాడన్నారు. ఆసుపత్రి అందిస్తున్న సేవలను వినియోగించుకోవాలన్నారు. ఆస్పత్రి చైర్మెన్ శ్రీనివాస్ మాట్లాడుతూ బాబా సంకల్పంతో ఆసుపత్రి ఏర్పాటు చేసి పసి హృదయాలకు చికిత్సలు అందిస్తూ భవిష్యత్ తరాలను అందించాలని సంకల్పంతో ముందుకు వెళ్తున్నామన్నాడు. ఇంటర్నేషనల్ లెవెల్ గా ఆసుపత్రిని తీర్చిదిద్దామని తెలిపాడు. అనంతరం సుమారు 7,500 సర్జరీలు చేసిన డాక్టర్ రాగిణి మాట్లాడారు. కార్యక్రమంలో దుర్గ వడ్లమూడి మాట్లాడగా డాక్టర్ స్వప్న , జగన్నాథ శర్మ ,గణేష్ తదితరులు పాల్గొన్నారు. ఆసుపత్రిలో శిక్షణ పొందిన సిబ్బందికి మెమోంటోలను అందజేశారు.